File copy

File Copy
Department of Information and Public Relations, Hyd. A.P.

స్థాపితం 1926

The Largest Circulated Telugu Daily from the Capital

రిజిస్టరు నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

10025

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడిశాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

దాస్ కమీషన్ నివేదిక ప్రధానికి సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 11

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ పైగం ఆరోపణలను విచారించడానికి నియమింపబడిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. ఆర్. దాస్ నేడు తన నివేదికను ప్రధాని శ్రీ లాల్ బహద్దరుశాస్త్రికి సమర్పించారు. గత జులైలో రాష్ట్రపతికి పంజాబ్ ప్రతిపక్ష నాయకులు కైరాన్ పై ఆరోపణలతో ఇచ్చిన మెమోరాండం ఆధారముగా దాస్ కమీషన్ నియమింపబడిన విషయము ఎల్లకెరిగినదే.

నంపుటి 17 సంచిక 155 • హైద్రాబాదు 12—6—1964 శుక్రవారం • 6 పేజీలు 7 పైసలు

ఇండియా-పాకిస్తాన్లమధ్య మైత్రి, పరస్పరసహకారం

సుహృద్భావదీక్షతో ఉభయదేశాల ప్రజల కృషికై ప్రధాని శ్రీ శాస్త్రి పిలుపు

అతివాదులపై సస్పెన్షన్ తీర్మానం సడలింపు

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11

కమ్యూనిస్టుపార్టీ నుండి సస్పెండ్ చేయబడిన 32మంది అతివాదులు సమరసవాదులు అందరూగాని వ్యక్తిగతంగాగాని జాతీయమండలి నిర్ణయాలకు కట్టుబడి ఉండదలిచి పోటీ సంస్థ నుండి విడివడినా లేక దాన్ని రద్దుపరిచినా వారిపట్ల తీసుకున్న క్రమశిక్షణ చర్య రద్దయి సస్పెన్షన్ తొలగింపబడే అగలదని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి నేడు నిర్ణయించింది-

ఈ జాతీయ మండలి సమావేశం మూడు దినాలుగా సాగింది- ఇదే నిర్ణయం రాష్ట్ర, జిల్లా, స్థానిక పార్టీ యూనిట్లకు వర్తిస్తుందని కూడా తీర్మానంలో స్పష్టపరుప బడింది.

ఈ తీర్మానానికి అనుకూలముగా 60 ఓట్లు వ్యతిరేకంగా 8 ఓట్లువచ్చాయనీ ఒకరు ఓటు చేయలేదనీ తెలుస్తున్నది.

గత ఏప్రిల్ లో పార్టీ విచ్ఛిత్తికి కారకులని పేర్కొంటూ సస్పెన్షన్ కు గురిఅయిన అతివాదులు ఈ తీర్మానం చూసి అయినా ఐక్యతా కృషి చేయాత విస్తారని జాతీయ మండలి ఆశాభావం వెల్లడించింది- పార్టీలో పోటీపత్రికలను వెంటనే ఆపి వేయాలని కూడా జాతీయ మండలి కోరింది.

అలీన విధానంపట్ల శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 11

భారత పాకిస్తాన్ దేశాలమధ్య సుహృద్భావం, మైత్రి, పరస్పర సహకారం సాధించబడాలనీ ఇందువల్ల ఈ ఉభయదేశాలకేకాక ఆసియా అభ్యున్నతికి శాంతికి ఎంతో తోడ్పాటు కాగలదనీ ఈరాత్రి భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తొలి బాడ్ కాస్టు ప్రసంగంకావిస్తూ పకటించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇటీవల కావించిన బ్రాడ్ కాస్టు ప్రసంగాన్ని పేర్కొని శ్రీ శాస్త్రి అతి హర్షణీయమనీ సరైన సమస్యానికి ఆ ప్రసంగం వెల్వడిందనీ విజ్ఞత, అవగాహన అందు ధ్వనించాయనీ అన్నారు.

బహుశాలముగా ఉత్తర దక్షిణ ధ్రువాలై నిలిచివున్న ఇండియా-పాకిస్తాన్ లమధ్య సంబంధాల ధోరణిని మళ్ళించడానికి ఉభయదేశాల ప్రజలు ప్రభుత్వాలు కృతనిశ్చయముతో సద్భావముతో కృషిచేయాలని ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని శ్రీ శాస్త్రి భారత ప్రభుత్వ అలీనవిధానాన్ని పునరుద్ఘాటించారు. ప్రపంచ సమస్యలపట్ల మన దృక్పథానికి ఇతరదేశాలతో మన సంబంధాలకు ఈ అలీనవిధానమే పాతిపదిక అని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు

అఫ్ఘేషియా సంఘటనావశ్యకతను గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి ఆఫ్ఘేషియా వర్గానికి నాయకత్వం వహించాలన్న ఆశయమే మనకులేదనీ ప్రపంచ శాంతికి విభిన్న దేశాల ప్రజల స్వాతంత్రోద్యమాలకు ఆసియా ఆఫ్రికా రాజ్యాలలో వినమంగా సహకరించగలిగితే చాలునని అన్నారు.

ఐక్యరాజ్య సమితిని భారత ప్రభుత్వం నిర్ద్వంద్వంగా బలపరుస్తున్న దన్నారు

ఇండియా - చైనా సరిహద్దు వివాదాన్ని గురించి కూడా శ్రీ శాస్త్రి పేర్కొంటూ భారతదేశం కొలంబో ప్రతిపాదనలనామోదించిందనీ ఈప్రతిపాదనలపట్ల ధోరణి మార్చుకోవలసినది చైనాయేననీ చైనాలోనుఆసియా ఆఫ్రికాల్లోని స్నేహరాజ్యాలందు సాగుతున్న భారత వ్యతిరేక ప్రచారం నిలిచిపోవాలనీ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అన్నారు.

శ్రీ శాస్త్రి తొలుత హిందీలో తర్వాత ఇంగ్లీషులో ప్రసంగించారు. స్వేచ్ఛాయుతము, వైభవోపేతము, సువిశిష్టమునైన భారతదేశాన్ని అవతరింపజేసుకోడానికి దృఢదీక్షతో శ్రమించడమే స్వర్గీయ జవహర్లాల్ కు, స్వర్గీయమహాత్మాగాంధికి సరైన జోహార్లని కూడా శ్రీ శాస్త్రి అన్నారు.

తాను ప్రధానిత్వం స్వీకరించిన తర్వాత ప్రజలు చూపుతున్న సుహృద్భావంపట్ల శ్రీ శాస్త్రి కృతజ్ఞతలు వెల్లడించారు. వినమ్రుడనై తోటిదేశస్తులపట్ల గౌరవాదరాలతో తనబాధ్యతల్ని తాను నిర్వహిస్తాననీ మరిత వ్యాయసమ్మతమైన సమాజ నిర్మాణానికి తాను శాక్యత వహించి పని చేయవలసిరావడం తనకు గర్వకారణమనీ కూడా శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తన బ్రాడ్ కాస్టు ప్రసంగంలో తెలియజేశారు.

నెలాఖరుకు అబ్దుల్లా లండన్ ప్రయాణం

కాశ్మీర్ చర్చలరంగం కొన్నాళ్లు అక్కడకు మారగలదని విలేఖరులకు వివరణ

శ్రీనగర్, జూన్ 11

ఈ నెలాఖరుకు బైలుదేరి రెండు మూడు వారాల పర్యటనపై తాను లండన్ వెళ్ళనున్నట్లు నేడిక్కడికివచ్చిన షేక్ అబ్దుల్లా తెలియజేశాడు. ఇంకా తన ప్రయాణ కార్యక్రమ వివరాలు సిద్ధం కాలేదుగాని కామన్వెల్తు ప్రధానుల సమావేశంకన్నముందే లండన్ చేర్తానని మాత్రం అతడన్నాడు.

ఇంకే దేశాలకయినా వెళుతారా అని ప్రశ్నించగా అతడు దారిలో తాను మరికొన్ని దేశాలకు బహుశా ఒక్కరాత్రి నిలిచి- వెళ్ళవచ్చునన్నాడు- శ్రీనగర్ నుండి జూన్ 25న బయలుదేరి ఢిల్లీ వెళ్ళి కొన్నాళ్ళు ఉండి అక్కడినుండే షేక్ అబ్దుల్లా లండన్ వెళ్తాడట. అతడు లండన్ నుండి తిరిగి వచ్చేవరకూ మార్పు పాకిస్తాన్ పర్యటన వాయిదా పడినట్లే. ఇండియా పాకిస్తాన్ స్నేహ సంబంధాల సాధనకయి ప్రాంరంభించిన కృషి కొనసాగించడానికే తాను లండన్ పోతున్నట్లు కూడా షేక్ అబ్దుల్లా ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నాడు. అయూబ్ ఖాన్, లాల్ బహద్దర్ శాస్త్రి చర్చలప్పుడు మీరుకూడా హాజరవుతారా అన్న ప్రశ్నకాతడు అలా హాజరుకాకపోవచ్చుగాని ఉభయులనూకలిసి వారి చర్చలకు సహాయకముగా ఉండగలనన్నాడు- ఉభయదేశాలనాయకులూ పాతసమస్యలన్నీ పరిష్కరించుకొని స్నేహంగా మసగలగాలని అతురతపడుతున్నట్లు షేక్ అబ్దుల్లా ప్రస్తావించాడు కాశ్మీరు సమస్య మట్టుకు చూస్తే కొన్నాళ్ళు రంగం లండన్ కు మారుతుందనీ తర్వాత అయూబ్ ఖాన్ చర్చలకు ఢిల్లీకిరావచ్చుననీ అతడు ప్రస్తావించాడు.

ఇండియా పాకిస్తాన్ లమధ్య వాతావరణంలో స్పష్టమయిన మార్పు గోచరిస్తున్నదనీ తాము అపూర్వ కృషి సాధించినట్లేననీ కూడా షేక్ అబ్దుల్లా అన్నాడు- మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రితో తన చర్చలు బాగానే కొనసాగాయన్నాడు

భారత ప్రధానికి శ్రీ మురార్జీ వాగ్దానం

న్యూఢిల్లీ, జూన్ 11

శ్రీ మురార్జీదేశాయి భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి ఒక లేఖ వ్రాశారని తెలుస్తున్నది. తాను మంత్రివర్గంలో చేరకపోయినప్పటికీ తన సహకారం ఎల్లప్పుడూ శ్రీ శాస్త్రికి ఉండగలదని శ్రీ మురార్జీ తన లేఖలో వాగ్దానం చేశారట.

శ్రీ పి.వి.జి. పరిస్థితిలో మరికొంత మెరుగుదల

చండీగఢ్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి- వి- జి- రాజు పరిస్థితి మరికొంత మెరుగవుతున్నది. నేడాయన బైటి నుండి వెచ్చదనంగాని చల్లదనంగాని ఒంటికిసోకినప్పుడు ఆ స్పర్శను అనుభవిస్తున్నట్లుకదులాడుతున్నారనిడాక్టర్లు తెలియజేశారు. కాని ఆయనకు ఇంకా స్పృహమాత్రం రాలేదు.

ఇప్పటికి 4 న్నర లక్షలమంది కాందిశీకుల వలస

న్యూఢిల్లీ, జూన్ 11

తూర్పుపాకిస్తాన్ నుండి కాందిశీకుల వలస నిరంతరాయంగా సాగుతూనే ఉన్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

జూన్ 8 వరకు తేలిన లెక్కల ప్రకారం తూర్పు పాకిస్తాన్ నుండి వలసవచ్చినవారిసంఖ్య 4 లక్షల 50 వేల 149 వరకూ చేరింది.

రాష్ట్రాలవారీగా వివరాలుకిరి:

పశ్చిమబెంగాల్ కు వచ్చిన కాందిశీకుల సంఖ్య 267248. అస్సాముకు 126880, త్రిపురాకు 56526.

పశ్చిమ బెంగాల్ నుండి 129671 మందిని దండకారణ్యానికితరలించారు వారిలో 60126 మందిని వివిధరాష్ట్రాల్లోని పునరావాస కేంద్రాలకుపంపారు

అస్సాము, త్రిపురాప్రాంతాల్లో పునరావాస కార్యక్రమాల్ని తనిఖీ చేసేందుకు కేంద్ర పునరావాసశాఖా మంత్రి శ్రీ మహావీర్ త్యాగి వచ్చే వారములో అక్కడికి వెళ్తారు.

సింహళంలో నూతన మిశ్రమ ప్రభుత్వం

శ్రీమతి సిరిమావో ప్రధానిగా ప్రమాణ స్వీకారం

కొలంబో, జూన్ 11

శ్రీ లంకలో శ్రీమతి సిరిమావో బండారునాయకే ప్రధాని త్వాన నూతన మిశ్రమప్రభుత్వం నేషనల్ సెనెట్ హాల్ లో ప్రమాణ స్వీకారం కావించింది- ఈ మంత్రివర్గంలో 15 గురు సభ్యులున్నారు. వారిలో ముగ్గురు టాటీస్ యిస్తులు.

పాతమంత్రివర్గంలోని 12 మందికి ఈనూతన మంత్రివర్గంలో స్థానం కల్పించబడింది.

(తొలివార్త రెండోపేజీలో- సం॥)

ప్రగతి సాధనకై కాంగ్రెసును బలపరుస్తూ సోషలిస్టుల సంఘటన: కార్యకర్తల తీర్మానం

సందేహించక కాంగ్రెసులో చేరండని శ్రీ కామరాజ్ ఆహ్వానం

లక్నో, జూన్ 11

జీవితాలను, సేవలను కృతనిశ్చయముతో దేశాభ్యున్నతికి వినియోగించి వేగవంతమైన ప్రగతి సాధించేందుకు ప్రజాభిప్రాయపు కాగాచిగా ప్రజా ప్రాతినిధ్య సంస్థగా కాంగ్రెసును పటిష్టము చేయడానికి దేశమంతా ఉన్న సోషలిస్టులు యావన్మందీ సంఘటితము కావాలని ఆలిండియా సోషలిస్టు కార్యకర్తల సమ్మేళనము నేడిక్కడ తీర్మానించింది.

ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింప బడేముందు మూడుగంటల సేపు తర్జనభర్జనలు చర్చలు సాగాయి.

ప్రజల శక్తి సామర్థ్యాలన్నీ ఏకోన్ముఖమయినట్లయితే వచ్చే 10సంవత్సరాల్లో దేశంలో సోషలిస్టు సమాజ వ్యవస్థ యేర్పాటుకాగలదన్న ఆశాభావంకూడా ఈ తీర్మానంలో వ్యక్తపరుపబడింది. ఈ పరిణామానికి ముందుగా ఉద్దేశించిన ఒక ముందు సోషలిస్టులందరూ సమైక్యంగా సమష్టిగా పని చేయాలని తీర్మానంలో పిలుపు ఇవ్వబడింది.

భువనేశ్వర్ తీర్మానంద్వారా కాంగ్రెసు సంస్థ ఇప్పుడు ప్రజాస్వామ్య సోషలిజం ధ్యేయానికి కట్టుబడి ఉంది- కాంగ్రెసు నాయకులు కూడా సోషలిస్టు కార్యక్రమంపట్ల అతురత వ్యక్తపరిచి సోషలిస్టులందరు కాంగ్రెసులో చేరాలన్నదిగా విజ్ఞప్తి చేసిన విషయం తీర్మానంలో పేర్కొనబడింది.

శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

నేడు ఈ అఖిలభారత సోషలిస్టు కార్యకర్తల సమ్మేళనంలో ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ దేశంలోని సంప్రదాయవాద శక్తుల్ని, కన్సర్వేటివ్ శక్తులను నిర్జీవం చేయడానికి సోషలిజంపట్ల విశ్వాసకలవారంతా ఒక పేటికపై సమాజిస్టులు కావాలని విజ్ఞప్తి చేశారు- సోషలిస్టు కార్యకర్తలంతా కాంగ్రెసులోకి కాంగ్రెసును మరింత బలపరచాల్సిందిగా ఆయన కోరారుకూడా- ఒకవాడు బుజబుజ కలిపి స్వాతంత్ర్య సాధకయి మహాత్ముని నాయకత్వాన కృషి చేసిన దీక్షా దక్షతతోనే ఈనాడు సోషలిజం స్థాపనకు ఉద్యమించాలని ఆయన అన్నారు- పదహారు సంవత్సరాలక్రితం మీరు కాంగ్రెసు నుండి విడిపోయారు- మళ్ళీ కాంగ్రెసులో చేరాలంటే బెరుకుగా ఉండవచ్చు కాని ఆ భావాన్ని పోనాడ మిమ్మల్ని నేనూ యితర కాంగ్రెసు ముఖ్యులు సంతోషంగా ఆహ్వానించుకుంటాం అని శ్రీ కామరాజ్ ప్రసంగములో తెలిపారు- ప్రజాస్వామ్య సోషలిజపట్ల విశ్వాసము కలవారిని ఎట్టి జంకు అనుమానము లేకుండా బలపరచాలి- సోషలిస్టు సంఘటనలో ఐక్యతలేనిదే సోషలిజము స్థాపన జరుగదు అని శ్రీ కామరాజ్ అన్నారు- ఎట్టి సందేహం లేకుండా కాంగ్రెసులో చేరాల్సిందిగా శ్రీ కామరాజ్ ఈ సమ్మేళనములో కోరారు-

శ్రీ నందా ప్రసంగం

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా ఈ సమ్మేళనములో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య సోషలిజము లక్ష్యము సాధించడానికి అహింసాపైయుద్ధము ప్రకటించి పరిపాలనాయంత్రాంగాన్ని పటిష్టము చేయాలన్నారు- కాంగ్రెసులో చేరదలిచిన సోషలిస్టులకు ఆయన ధన్యవాదాలు చెప్పారు- కాంగ్రెసులో ఇంకా చేరని సోషలిస్టులిక్కడా చేర్చడానికి ఇటువంటి సమ్మేళనము మరొకటి జరుపవచ్చునని ఆయన సూచించారు-

వచ్చేనెలలో ఇందిరా గాంధి బిటన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 11

కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రిణిగా ప్రమాణ స్వీకారంచేసిన అనంతరం శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తుతము తీన్ మూర్తి మార్గులోని ప్రధాని భవనం నుండి మరోభవనానికి మారగలదని తెలుస్తున్నది. ఈ మార్పు జరుగడానికి కనీసం కొన్ని వారాలు పట్టగలదని అనుకుంటున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి వచ్చేనెలలో బిటన్ వెళ్ళి వస్తుందని కూడా తెలుస్తున్నది.

స్వర్గీయ నెహ్రూ సిబ్బంది ఇప్పుడు ఆయన ప్రపంచ రాజనీతి వేత్తలకు వ్రాసినలేఖల ప్రతులనన్నింటిని జాగ్రత్తగా పదిలపరుస్తున్నారు. ఈ లేఖలు మొత్తం 7 వేలు ఉన్నాయి.

శాసన మండలికి ద్వైవార్షిక ఎన్నికల కార్యక్రమం

ఎన్నికల కమీషన్ చే తేదీల ప్రకటన

హైద్రాబాద్, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి జరుగవలసిన ద్వైవార్షిక ఎన్నికలకయి జులై 12 వ తేదీని ఎన్నికల కమీషన్ నిర్ణయించింది.

శాసనమండలికి అసెంబ్లీ నియోజక వర్గంనుండి నాలుగు సీట్లకు, గ్రాడ్యుయేట్లు, టీచర్ల నియోజక వర్గాలనుండి యెన్నికలు జరుగాల్సి ఉంది.

రాయలసీమతూర్పు,పశ్చిమగ్రాడ్యుయేట్ల నియోజకవర్గాలనుండి, రాయలసీమ తూర్పు పశ్చిమ టీచర్ల నియోజకవర్గాలనుండి ఒకొక్క సభ్యుడు ఎన్నుకోబడాలి.

నామినేషన్లకు జూన్ 17 ఆఖరి దినం. 19 న నామినేషన్లు పరిశీలింపబడుతాయి; ఉపసంహరణకు జూన్ 22 గడువు దినం 12 నుండి 15 లోగా ఎన్నికలు పూర్తి కావాలి.

ప్రి- యు - సి- ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 11

ప్రి యు. సి ప్రాథమిక ఫలితాలు; అరబిక్, పోషియాండీ, లింగ్విస్టిక్స్, పెర్షియన్, మరాఠి, తమిళ, ఉర్దూ ఎం ఏ పరీక్షలు, కన్నడ ఎం ఏ ఫైనల్ సంస్కృత ఎం. ఏ ప్రిలిమినరీ, ఎం.ఎస్సి. డి. కాం పరీక్షలఫలితాలు 13 వ తేదీ పత్రికలలో వెల్వడుతాయి.

గ్రామీణ ప్రజలకు సాంఘిక భద్రత

కల్పనకు కాంగ్రెస్ ఎం. పి.ల సూచన

న్యూఢిల్లీ, జూన్ 11

గ్రామీణ ప్రజలకు సాంఘిక భద్రతా స్కీముల విస్తరింపచేయాలని ఉద్యోగ అవకాశాలను హెచ్చించాలని నేడు కాంగ్రెసు ఎం. పి. ల సమావేశంలో సూచన చేయబడింది.

ఈ సమావేశానికి 40 మంది కాంగ్రెసు ఎం. పి. లు హాజరయినారు. సాంఘిక భద్రతా మరియు కుటీర పరిశ్రమల కేంద్రమంత్రి డా॥ రామ్ సుభాగ్ సింగ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇప్పటివరకు ప్రభుత్వము పట్టణ ప్రాంతాలు మరియు పారిశ్రామిక కేంద్రాలందే సాంఘిక భద్రతా స్కీముల అమలు పరచింది ప్రతి ఒక్కరికి భద్రతను చేకూర్చేవిధముగా ప్రస్తుత పరిస్థితిలో స్కీముల రూపొందించడము సాధ్యము కాక పోయినా ఇట్టి సౌకర్యాలు కల్పించవలసిన అవసరము ఉన్నదని డా॥ రామ్ సుభాగ్ సింగ్ల సుదీర్ఘ సంభాషణానంతరము ప్రతినిధులమా తెలిపారు.

ఉగాండాలో నెహ్రూ స్మృతిచిహ్నం

నైరోబి జూన్ 11

భారతదేశంతో తనకు గల సన్నిహితత్వాన్ని ఉగాండా మరొకమారు ప్రదర్శిస్తున్నది. కీ॥ శే॥ జవహర్లాల్ నెహ్రూకు స్మారక చిహ్నాన్ని ఏర్పరచబోయే తొలిదేశం ఆఫ్రికా ఖండంలో ఉగాండాయే. నెహ్రూ పేర ఒక్కాలజీ ఇన్ స్టిట్యూటును శిశుధర్మ నిధిని ఏర్పరచడానికి ఉగాండా న్యాయమంత్రి మూడు మిలియన్ పౌండ్ నిధిని సేకరించజూనుకున్నారు.

పాకిస్తాన్ కు యు.ఎస్. ఇచ్చే ఆయుధ సహాయం

నిలిపివేయడానికి సంకోచింపమని ప్రకటన

వాషింగ్టన్, జూన్ 11

పాకిస్తాన్ చైనాతో సైనిక ఒప్పందాన్ని చేసుకునేపక్షంలో యునైటెడు స్టేట్సు పాకిస్తాయిచ్చే ఆయుధ సహాయాన్ని నిలిపివేయగలదని ఇచ్చట బహిరంగి పరచబడింది.

యునైటెడ్ స్టేట్సు కాంగ్రెసు కమిటీ నివేదికలో ఈ విషయం ప్రస్తావించ బడినది- యు. ఎస్- సైనిక సహాయ డైరెక్టరు జనరల్ వుడ్ పాకిస్తాన్ చైనాతో సైనిక ఒప్పందానికి దిగిన తమదేశం పాకిస్తాన్ కు ఆయుధ సహాయాన్ని కొనసాగించే స్థితిలో ఏమాత్రం ఉండదని స్పష్టం చేశారు.

నేపాల్ కు యునైటెడ్ స్టేట్సు ఇస్తున్న ఆయుధ సహాయం భారతదేశానికి యిచ్చే ఆయుధ సహాయంతో సంబంధాన్ని కలిగిఉన్నది

ఆంధ్ర రత్నకు ఢిల్లీ ఆంధ్రుల జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 11

రామదండు నిర్మాత ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యకు నిన్న యిక్కడ పర్వాసాంధ్రి మహాసభవారు జరిపిన సమావేశంలో జోహార్లర్పించబడ్డాయి.

సమావేశానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ సందేశం పంపారు కూడా

కేంద్ర సహాయ మంత్రి డా॥ కె. యల్ - రావు ప్రసంగిస్తూ శ్రీ గోపాలకృష్ణయ్య సామర్థ్యానికి తానుముగ్ధుడనయ్యానన్నారు.

సమావేశానికి శ్రీ లంక సత్యం అధ్యక్షత వహించారు- గోపాలకృష్ణయ్యలో కవి, పండితుడు, తత్వవేత్త, విద్యావేత్త, రాజకీయ నాయకుడు చోటు చేసుకొని జీవించారని ఆయన పేర్కొన్నారు-

నిరుత్సాహ పడకండి! కాలాన్ని వ్యర్థపరచకండి!!

తక్షణం చేరండి

కళానికేతన్

విద్యానగర్, హైద్రాబాద్-7

మహిళా అభ్యర్థినులకు వరప్రసాదం. మహిళలకు భోజన, నివాస సౌకర్యములు కలిగి ఉటనగరాలలోని అన్నిటికన్న అగ్రశ్రేణికి చెందినది. ఇతర కాలేజీలు, పాఠశాలలలో చదివే స్త్రీలు కూడా చేరి స్పెషల్ కోచింగ్ పొందవచ్చు హెచ్ ఎస్ సి ఆంధ్రమెట్రిక్, పి. యు. సి (ఎమ్ పి) పరీక్షలకు స్త్రీలు, ప్రయివేటుగా హాజరగుటకు కోచింగ్ యివ్వబడును. తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో కోచింగ్ ఇవ్వబడును.

వివరములు ప్రత్యక్షముగాగాని, 25 పైసల పోస్టేజి స్టాంపుల భద్రపరిచిగాని పొందవచ్చును.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(ఆంధ్రప్రదేశ్) హెచ్ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్ యొక్క పాకెట్టు ప్రాంతంలో

రామచంద్రపురం బ్రాంచీని

12-6-1964 న ప్రారంభించుచున్నామని తెలియజేయుచున్నాము.

ఈ బ్రాంచీలో అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యవహారములు నిర్వహించబడును.

సైన్సు బోధన ప్రాముఖ్యం

అబ్రహాంసర్కిన్ అభిభాషణ

మద్రాసు, జూన్ 11

దేశంలో సైన్సుఅభివృద్ధినిసాధించి దేశ పజలందరిలోనూ సైన్సుదృష్టిని పెంపొందించటం స్వర్గీయ ప్రధాని నెహ్రూ ప్రగాఢ వాంఛలలో ఒకటి, అని మద్రాసు యూనివర్సిటీలో ఏర్పాటయిన వేసవి గణిత శాస్త్ర తరగతులను ప్రారంభిస్తూ మద్రాసులోనిఅమెరికా సమాచార కార్యాలయం డైరెక్టరు అబ్రహాం ఎం. సర్కిన్ ఇక్కడ చెప్పారు.

ఈ వేసవి తరగతులను యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు అమెరికా అంతర్జాతీయాభివృద్ధిసంస్థ [యు. ఎస్. ఏ. ఐ. డి.] సహాయముతో యేర్పాటు చేశారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త; మద్రాసులోని గణిత శాస్త్ర సంస్థ మాజీ అధ్యక్షులూ నగుడా॥ ఏ నరసింగరావుగారు ప్రారంభ ఉపన్యాసం చేశారు. గణితశాస్త్రసంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ సి. టి. రాజగోపాల్, ప్రారంభోత్సవానికి వచ్చిన వారికి స్వాగతంచెప్పారు. ఈతరగతులు మద్రాసు యూనివర్సిటీ సెంటెనరీ భవనాల్లో జరుగుతున్నాయి.

ఆరువారాల పాటు జరిగే ఈ తరగతులు (సెమినార్)ను ఒహైయోస్టేట్ యూనివర్సిటీనుంచి వచ్చిన డాక్టర్ రాయ్. ఎఫ్. రీమ్ నిర్వహిస్తారు. నేటి ప్రారంభోత్సవానికి వారుకూడా హాజరైనారు.

శ్రీ సర్కిన్ ఈ వేసవి తరగతుల [సెమినార్] భూమికను గురించి చెబుతూ, గత కొన్ని దశాబ్దాలలో బోధనా పద్ధతులలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. "ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞానానికి తగినట్లు పురోగమించటమూ తరువాత తరం వారికి ఈ విజ్ఞానాన్ని అత్యంత సమర్థవంతంగా త్వరగా బోధించే ఉత్తమ పద్ధతులను కనుగొనటం ముఖ్యం" అన్నారాయన. ఈ సందర్భములో, యేటా అమెరికాలో సైన్సు, టెక్నాలజీ రంగాలలో వచ్చే కొత్త కొత్త అభివృద్ధిని గురించిఅధ్యాపకులకు ఎరుకపరచే నిమిత్తం వేల సంఖ్యలో యిటువంటి వేసవి తరగతులు నిర్వహించబడుతున్న సంగతి ఆయన ఉదాహరించారు.

డా॥ నరసింగరావు తమ ఉపన్యాసములో, ఈనాడు సైన్సు చాల త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నదనీ, అధ్యాపకులు, ప్రపంచంలో యితర ప్రాంతాలలోవస్తున్న పరిణామాలను తెలుసుకొనటం ముఖ్యావసరమనీ అన్నారు. "అమెరికాలోకొత్త బోధనా పద్ధతులపట్ల యెంతో శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పుడీ పథకములో, విశిష్టులైన అమెరికన్ పండితులు వచ్చి పనిచేసే అవకాశం కల్పించిన యు. ఎస్. ఏ. ఐ. డి. (అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ) వారి ఔదార్యం కొనియాడదగినది. అంతర్జాతీయ సహకారానికి ఇదొక చక్కని నిదర్శనము" అన్నారు డా॥ నరసింగరావు.

మద్రాసు యూనివర్సిటీలో గణిత శాస్త్ర శాఖ అధ్యాపకులు ప్రొఫెసర్ వి. ఎస్. కృష్ణన్ వందన సమర్పణ గావించారు.

ఈ సమావేశ ప్రారంభంలో ప్రధాని నెహ్రూ స్మృతి చిహ్నంగా ఒక నిముషం అంతా మౌనముగానిలుచున్నారు.

వచ్చే రెండు నెలల్లో యిండియా అంతటా సైన్సు, టెక్నాలజీ బోధనలో ఆధునిక పద్ధతులు తెలియజెప్పే యిటువంటి సెమినార్లు 44 చోట్ల జరుపుతున్నారు. వీటిలో 2,000 మంది డాక్టరు ప్రొఫెసర్లు, టీచర్లు పాల్గొంటారని భావిస్తున్నారు.

సోమాజీగూడ పాఠశాల నివాళి

హైదరాబాదు, జూన్ 11

సోమాజీగూడ ప్రభుత్వమాధ్యమిక పాఠశాలలో శ్రీ నెహ్రూ నిర్యాణపట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. నరహరిరావుగారి అధ్యక్షతన సంతాప సభ జరుపబడినది. శ్రీయుతులు కె. సుదర్శన్ రెడ్డి, పూర్ణానందం, రంగయ్య నెహ్రూ జీవితవిశేషాలను గురించి మాట్లాడిరి.

శ్రీ నరహరిరావు మాట్లాడుతూ గాంధీకి శ్రీ నెహ్రూ వారసుడని నెహ్రూకు 45 కోట్ల భారత ప్రజానీకము వారసులని విద్యార్థులంతా ఆయన ఆదర్శాలను, సహనాన్ని అలవర్చుకోవాలని ఉద్బోధించారు.

ఒక సంతాపతీర్మానంలో తమ తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచారు. తర్వాత 2 నిమిషాల మౌనము పాటించబడినది.

గంభీరపురం గ్రామ పంచాయతి

హైదరాబాద్, జూన్ 11

దుబ్బాక బ్లాకులోని గంభీరపురం గ్రామపంచాయతికి సర్పంచ్‌గా శ్రీ గాలిరెడ్డి మరియు ఉపసర్పంచుగా శ్రీ నారాయణరెడ్డి ఎన్నిక అయినారు. ఈ పంచాయతి ఎన్నికలలో పోటీచేసిన ప్రతిపక్షవారు చిత్తుగా ఓడిపోయినారు.

చాంద్రమానము సం॥ జ్యేష్ఠ శు॥ తదియ
రా 11-25 పునర్వసు రా 9-39
ఉ వ 10-52 మొ: 12-18 వరకు
పున: తె వ 5-0 నుంచి
(శాలివాహన శకము: 22-8-1886)
12-6-1964 శుక్ర వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 జూన్ 1964
శుక్ర వారము

నూతన విద్యా సంవత్సరము

—(o)—

నూతన విద్యా సంవత్సరము ప్రారంభమైనది. పాఠశాలలు, కళాశాలలు ఆరు యేడు వారాల తరువాత తిరిగి ప్రారంభమైనవి. నూతన విద్యా సంవత్సరముతో పాటు ప్రతి సంవత్సరము యెదురగుచున్న సమస్యలు గూడ తిరిగి ప్రత్యక్షమగుచున్నవి. ఈ సమస్యలలో అన్నిటికన్న ముఖ్యమయినవి ప్రవేశ సౌకర్యాలు. ప్రతివిద్యార్థికి పాఠశాలలలో ప్రవేశించు సౌకర్యము ఒక ముఖ్యమయిన సమస్యగా నున్నది. హైస్కూలు తరగతులలో ప్రవేశానికి చాల ఒత్తిడి ఉన్నట్లు కొన్ని సంవత్సరాలనుండి భావించబడుచున్నది. పాఠశాలలలో గూడ ప్రవేశము దొరుకకపోవుట నిజముగా సరియైన పరిస్థితికాదు. విద్యాశాఖ యీ విషయమై తగుపర్యాట్లను చేయవలసి యుండును.

సాధారణముగా విజ్ఞానవంతులయిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలకే పంపవలెనని ఉద్దేశించుట జరుగుచున్నది. ఈ ప్రయివేటు పాఠశాలలలో విశేషించి మిషనరీ పాఠశాలలలో ప్రవేశానికై పడు ప్రయాసలు యింతింతయని చెప్పరానివిగనున్నవి. అనేకులు ప్రవేశము దొరుకనందున ప్రతి సంవత్సరము ఆశాభంగము పొందుచున్నారు. మొట్టమొదట మిషనరీ పాఠశాలలలో ప్రవేశానికి ప్రయత్నము; తరువాత యితర ప్రయివేటు పాఠశాలలలో ప్రవేశానికి ప్రయత్నము చేయుట జరుగుచున్నది. ఈ రెండు ప్రయత్నాలు విఫలమైన తరువాతనే తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపుటకు తల్లిదండ్రులు ప్రయత్నముచేయుదురని గతసంవత్సరాల అనుభవము రుజువు చేయుచున్నది. ప్రభుత్వ పాఠశాలలలో బోధనా ప్రమాణాలను యెందుకు అభివృద్ధి చేయడము లేదో మాకు బోధపడుట లేదు. ఈ పరిస్థితి విద్యాశాఖ గౌరవానికి తగినట్లుగా లేదని మేము చాలసార్లు ఘంటాపథం యున్నాము. తగినవిద్యాయోగ్యతలు లేని ఉపాధ్యాయులుగల పాఠశాలల నిదర్శనాలు, సరియైన పరికరాలు మొదలయినవి లేని పాఠశాలల నిదర్శనాలు మాకు యెన్నియో కనుపించినవి. రాజధానీ నగరంలోనే పరిస్థితి తృప్తికరముగా లేనప్పుడు జిల్లాల పరిస్థితిని గురించి వేరుగా చెప్పవలసిన పనిలేదు. పేరుకు మాత్రమే బహుళార్థ సాధక పాఠశాలలని బోర్డులు ఉన్నప్పటికిని అందులో ఉండవలసిన పరికరాలు, సౌకర్యాలు లేని పాఠశాలలు ఉన్నవని మాకు తెలిసినది. మొత్తముమీద విద్యాశాఖ డైరెక్టరేటు యిప్పటికన్న చురుకుగా పని చేయవలసి యుండును. కాగితాల మీద ఉత్తర్వులు జారీచేసి అధికారము చెలాయించినంత మాత్రాన పాఠశాలల పరిస్థితి బాగుపడదని విద్యాశాఖ డైరెక్టరేటు గుర్తించుట మంచిది. కళాశాలల విద్యను పాఠశాల విద్యతో వేరుచేసి రెండింటికి రెండు ప్రత్యేక డైరెక్టరేటులను యేర్పాటు చేయలేకపోయినచో పరిస్థితి బాగుపడదని మేము యింతకుపూర్వము చేసిన సూచనను పునరుద్ఘాటించుట మా కర్తవ్యమై యున్నది.

ఇక జిల్లా పరిషత్తుల క్రింద నున్న పాఠశాలలపరిస్థితి మరింత అధ్వాన్నముగా నున్నదని మాకు పలు ప్రాంతాల నుండి వార్తలుఅందుచున్నవి. జిల్లాపరిషత్తుల క్రింద పాఠశాలలను చేర్చిన తరువాత రాజకీయాల ప్రభావము, బాల యెక్కువైనట్లు గూడ తెలియుచున్నది. రాజకీయాల ప్రభావము, అందులోని ముఠాల ప్రభావము విద్యారంగానికి విస్తరించుట దేశ భవిష్యత్తుకు అత్యంత హానికరమైన పరిణామము. ఉపాధ్యాయుల నియామకము, తబాదిలాలలో యెన్నియో అవకతవకలు జరుగుచున్నట్లు మాకు వార్తలు అందుచున్నవి. పంతులమ్మల తబాదిలాలలో గూడ రకరకాల శక్తులు పనిచేయుచున్నట్లు దేశములో వదంతులు ప్రబలియున్నవి. జిల్లా పరిషత్తుల అధినేతలు తమ వ్యక్తిగత అభిమాన దురభిమానాలను తమ రాజకీయాలను కనీసము విద్యారంగములోని కైనను ప్రవేశింపకుండునట్లుగా దయ వహించవలెనని విద్యావంతులైన ప్రజలు కోరుచున్నారు.

భారత సాంఘిక సేవా సంఘం ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్వర్యములో రవీంద్రభారతియందు సంతాప సమావేశం ఈనెల 7 వ తేదీన జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీమతిపట్టంతాను పిళ్ళై అధ్యక్షత వహించారు.

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు

విధించాలని ఆసియా ఆఫ్రికా రాజ్యాలఅభ్యర్థన

న్యూయార్క్, జూన్ 11

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షల విధించాలని భారతదేశమందలిని ఆఫ్రికా ఆసియా రాజ్యాలు కోరినవి.

పశ్చిమరాజ్యాలు దక్షిణాఫ్రికాదే జాతివివక్ష విధానాన్ని మన్నించవ చేయడానికై ఆర్థిక ఆంక్షలు విధించాలని లేనిచో ప్రమాదకర పరిణామాలు సంభవిస్తాయని ఇండోనీషియా పాకిస్థాన్, మెక్సికోస్థాన్, ట్యూనీషియాలు హెచ్చరించాయి.

సిలోన్‌లో మిశ్రమ మంత్రివర్గం

త్వరలో ఏర్పాటయ్యే అవకాశం

కొలంబో, జూన్ 11

శ్రీమతి బండారు నాయకే శ్రీలంక స్వతంత్ర పార్టీ మరియు లంక సమసమాజపార్టీలచేసిలోన్‌లోమిశ్రమ మంత్రివర్గం త్వరలో ఏర్పాటు అయ్యే అవకాశం కలదు.

శ్రీమతి బండారునాయకే మిశ్రమ మంత్రివర్గంలో లంకసమసమాజపార్టీకి రెండు మంత్రిత్వ స్థానాలను ఒకపార్లమెంటరీ కార్యదర్శి స్థానాన్ని యివ్వగలదని తెలుస్తున్నది.

భారత నూనెపరిశ్రమ అభివృద్ధికి సోవియట్ సహకారం

న్యూఢిల్లీ, జూన్ 11

భారతప్రభుత్వ పెట్రోలియం, రసాయనిక పదార్థాల శాఖామంత్రి శ్రీ హుమాయూన్ కబీరు నాయకత్వాన ఒక భారత ప్రతినిధివర్గం ఈ మధ్య మాస్కోకు వెళ్ళింది. సోవియట్ ప్రభుత్వ భూతత్వ పరిశోధక సంఘం ఈ ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించింది. ఆ ప్రతినిధివర్గంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ అధ్యక్షుడు ఆర్. ఎ. గోపాలకృష్ణన్, భారతప్రభుత్వ పెట్రోలియం, రసాయనిక పదార్థశాఖ కార్యదర్శి కే. ఆర్. దామ్లే గార్లున్నారు.

మాస్కోకు చేరగానే ఒక పత్రికా ప్రకటనచేస్తూ ప్రొఫెసర్ కబీరు ఇలా అన్నారు. "భారత-సోవియట్ సహకారాన్ని మాదేశం ఎంతో అభినందిస్తోంది. ఇతర దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పుకోడంలో సోవియట్ యూనియన్‌ను మేము ఎల్లప్పుడూ జ్ఞాపకం వుంచుకుంటాము. భారత జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధిచేయడానికి ముఖ్యమైన సహాయాన్ని చిన మొదటి దేశం అదే. ప్రత్యేకించి నూనెను, ఖనిజ వాయువును వైటికి తీయడంలోను, నూనెపరిశ్రమను అభివృద్ధి చేయడంలోను, సోవియట్ యూనియన్ ఇస్తున్న సహకారం మాకెంతో ముఖ్యమైనది."

భారతమంత్రి ఇంకా ఇలా అన్నారు, "నారాకకు కారణం ఇదివరకే మన రెండుదేశాల మధ్యనున్న సంబంధాలను బలపర్చడం, ఇంకా ఎక్కువ సహకారాన్ని పొందేనిమిత్తం వాటిని విస్తృత మొనర్చడం, కొత్త అవకాశాలను అన్వేషించడం. చాలా రంగాలలో సోవియట్ సహాయం మాకు చాలా ఉపయోగకరంగావుంది. ప్రత్యేకించి ఉక్కు పరిశ్రమ, యంత్రనిర్మాణ పరిశ్రమలాంటి ప్రధాన శాఖలలోను, భారతీయ సాంకేతిక నిపుణులకు తర్ఫీదు ఇవ్వడంలోను మాకెంతో సహాయం లభించింది."

అయనింకా ఇలా అన్నారు "సోవియట్ సహాయంతో నెలకొల్పబడిన భిలాయ్ ఉక్కుకర్మాగారం, భారత ప్రభుత్వ రంగంలో అధునిక ఉక్కు పరిశ్రమకు పునాదివేసింది. భారత నూనె పరిశ్రమాభివృద్ధి కూడ సోవియట్ సహాయంవల్లనే జరిగింది. 1961-62లో భారతప్రభుత్వ రంగం 47వేల టన్నుల నూనెను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఈనాడు మేము 10 లక్షల టన్ను నూనెను ఉత్పత్తి చేస్తున్నాము. పైరెండు సంఖ్యలకు మధ్యనున్న వ్యత్యాసమే, భారత దేశంలో నూనె పరిశ్రమాభివృద్ధికి సోవియట్ సహకారం ఎంత తోడ్పడుతున్నదీ తెల్పుతుంది.

"భారతీయ నిపుణులను, నేర్పరులైన కార్మికులను తయారు చేయడములో సోవియటు యూనియన్ ఇస్తున్న సహాయం భారత పరిశ్రమాభివృద్ధిలో మరొక ముఖ్యమైన విషయం. అత్యున్నతమైన యోగ్యతలుగల నిపుణులను తయారు చేయడానికి బొంబాయిలో నెలకొల్పబడిన సాంకేతిక విద్యాసంస్థకు సోవియటు సహాయంవుంది. భారీయంత్ర నిర్మాణ పరిశ్రమకు సోవియటు యూనియన్ ఇస్తున్న సహాయంఎంతో విలువైనది. మారెండు దేశాలమధ్య కొనసాగుతూన్న విస్తృత సహకారంలో ఇవి కొన్ని ఉదాహరణ మాత్రమే గొప్పమైత్రీ వాతావరణంలో ఇది అభివృద్ధి అవుతోంది అదింకా అభివృద్ధి అవుతుందని నేనుగట్టిగా చెప్పగలను అని ఆ మంత్రి వక్కాణించారు.

భారత నూనె పరిశ్రమాభివృద్ధికి సోవియటు యూనియన్ ఇస్తున్న సహాయానికీ, దేశంలో నూనె, ఖనిజ వాయువు లభించే ప్రదేశాలను శోధనలో సోవియటు నిపుణులు చేసిన కృషికి ప్రొఫెసర్ హుమాయూన్ కబీరు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఆయనిలా అన్నారు "1955-56 వరకూ, భారతదేశంలో నూనెలేదు అనే సిద్ధాంతం ఒకటి వుండేది. కాని సోవియటు భూగర్భ శాస్త్రజ్ఞుల పుణ్యమా అని, భారతదేశంలో మంచి నూనెగనులు కనిపెట్టబడ్డాయి. మీ సహాయంతో దక్షిణ భారతదేశంలో కూడ నూనెగనులు దొరుకుతాయని ఆశిస్తాను."

బరౌనీలో నిర్మింపబడుతున్న నూనె పరిశుద్ధి కర్మాగారానికి కూడ సోవియటు యూనియన్ ఇస్తున్న సహకారాన్ని గురించి కూడ ఆమంత్రి ప్రస్తావించారు. నూనెపరిశ్రమ విషయంలోను, ఇతర రంగాలలోను కొనసాగుతూన్న భారత-సోవియటు సహకారం అభివృద్ధి చెందుతుందని, ఇంకా విస్తృతమవుతుందని తమకున్న విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు

పిడుగుపాటుకు నల్గురి దుర్మరణం

పదిమందికి గాయాలు

కూచ్‌బెహార్, జూన్ 11

కూచ్‌బెహార్ జిల్లాలో వివిధ ప్రదేశాలందు పిడుగుపాటుకు నల్గురు చనిపోయారు. ఈవిధంగా దుర్మరణం పాలైనవారిలో ఒక పాఠశాల బాలుడు కలరు.

చిల్కిర్ట్ వద్ద వెళ్ళుతున్న బాలునిపై పిడుగుపడి అతనికి యింకొక పదిమందికి వళ్లుఝాలి గాయాలు అయినవి. గాయపడిన ఈ బాలుడు ఆస్పత్రిలో చేర్పబడినాడు. కూచ్‌బెహార్ పరిసర ప్రాంతాలలో కొన్నాళ్ళనుండి విపరీతముగా వర్షాలు పడుతున్నవి.

ఇద్దరు టిబెట్ స్త్రీల అరెస్టు

గాంగ్‌టక్, జూన్ 11

తగిన ప్రయాణ అనుమతి పత్రాలు లేకుండా సిక్కింలో ప్రవేశించినందుకుగాను ఇద్దరు టిబెట్ స్త్రీలు అరెస్టు చేయబడినారు. ఈవిధంగా సిక్కింలో ప్రవేశించిన టిబెటియన్‌లసంఖ్య 114.

భారతదేశంలో అమెరికన్ వాణిజ్య వర్గాల పెట్టుబడులు

ఇప్పటివరకు 800 మిలియన్ డాలర్లు

న్యూయార్కు, జూన్ 11

భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికిగల అవకాశాలు కల్పించే సౌకర్యాలగూర్చి అమెరికన్ వ్యాపారస్తులకు తగు సమాచారాన్ని అందించడమేకాక భారత పరిపాలనా వ్యవస్థలోగల మందకొడితనాన్ని తొలగించాలని అమెరికన్ మేనేజిమెంటు అసోసియేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో సలహా ఇవ్వబడినది. భారతదేశంలో ఉన్నటివరకు అమెరికన్ వాణిజ్యవర్గాలు ప్రయివేటు పరిశ్రమలందు 810 మిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టాయి. 1961లో అమెరికన్ పెట్టుబడులు 28 మిలియన్ డాలర్లే ఉండెను.

సైప్రెస్‌లో సమితి దళాలు

కమాండర్‌గా పని చేయుమని జనరల్ తిమ్మయ్యకు ఆహ్వానం

న్యూయార్కు, జూన్ 11

సైప్రెస్‌లోని సమితిదళాల కమాండరుగా జనరల్ ప్రేమ్‌సింగ్‌జాని స్థానంలో భారత సైనికదళాల మాజీ ప్రధానాధికారి జనరల్ తిమ్మయ్యను పనిచేయవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కోరారు. ఇంకా జనరల్ తిమ్మయ్య ఈ ఆహ్వానాన్ని అంగీకరించదలచినదీ లేనిదీ తెలుపలేదు.

నేపాల్ రాజు జన్మదినోత్సవం

ఖాట్మండు, జూన్ 11

నేపాల్ రాజు మహేంద్రకు నేటితో 44 ఏండ్లు పూర్తయినవి. మహేంద్రి జన్మదినోత్సవం నేపాల్ రాజ్యమంతటా జరుపబడింది. మహేంద్ర సతీమణిరాణి రత్న యిద్దరుకూతుళ్లతో ఏథెన్స్‌లో ఉన్నారు. పశ్చిమ జర్మనీలో ఏడు రోజులపాటు పర్యటించి వీరు భారత దేశానికి తిరిగి వస్తున్నారు.

కాశ్మీర్ సమస్య

యు.ఎస్. ఆయుధసహాయం

యు. ఎస్. విధానంలో గమనింపదగిన మార్పు

వాషింగ్టన్, జూన్ 11

యు-ఎస్- ప్రజా ప్రతినిధులసభ విదేశ వ్యవహారాల కమిటీ ముందు రక్షణశాఖ సీనియరు అధికారులు అసిస్టెంట్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫిలిప్ టాల్బాట్ ఇచ్చిన సాక్ష్యంవల్ల భారత దేశానికి యునైటెడ్ స్టేట్స్ ఏ కారణాల ప్రాతిపదికగా ఆయుధ సహాయాన్ని ఇస్తున్నదో విదితమవుతున్న-

యు-ఎస్- శాను ఇచ్చే ఆయుధ సహాయానికి కాశ్మీరు సమస్యకు ఇప్పుడు ముడిపెట్టడంలేదు- భారత దేశంవల్ల పాకిస్తాన్‌కు ఎట్టి ప్రమాదము లేదని యునైటెడ్ స్టేట్సు గుర్తిస్తున్నది- యు-ఎస్- ప్రభుత్వము భారతదేశానికి సాలీనా నూరుమిలియన్ డాలర్ల మేరకు ఆయుధ సహాయాన్ని ఇస్తున్నది- పాకిస్తాన్‌కు అమెరికా ఇందులో సగం మేరకు మాత్రమే ఆయుధ సహాయాన్ని ఇస్తున్నది- పాకిస్తాన్ జనాభాకన్నా భారత దేశ జనాభా అధికం- ఇండియాకు ఇచ్చే ఆయుధ సహాయాన్ని తలసరి లెక్కగా చూచిన పాకిస్తాన్‌కుఇస్తున్న సహాయం కన్నా తక్కువే ఆర్థిక సహాయము విషయంలో గూడా అంతేనుకితం సంవత్సరం వరకు యు-ఎస్- భారతదేశానికి ఇచ్చే ఆయుధ సహాయానికి కాశ్మీరు సమస్యకు ముడిపెట్టింది- కాని ఇప్పుడు యు-ఎస్- పాలకులు తమ దృక్పథాన్ని మార్చుకొన్నారు-

యు. ఎస్. ప్రజా ప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల కమిటి చైర్మన్ మాటలో చెప్పాలంటే "కాశ్మీర్ సమస్యే ప్రపంచంలో అన్నిటికన్నా ప్రధాన సమస్య ఇతే ఇండియా-పాకిస్తాన్లలో దేనికీగూడా ఈ సమస్య పరిష్కారమయ్యేదాకా ఆయుధ సహాయాన్ని ఇవ్వరాదు."

భారత ఉపఖండంలో కమ్యూనిస్టు ప్రభావం పెరగకుండా చూడాలి. అదువల్ల ఉభయదేశాల మధ్య చిరకాలం నుండి పాదుకొని పోయినవిభేదాల పరిష్కారానికి దౌత్యస్థాయిలో కృషి చేయాలని చైనాలో పాకిస్థాన్ పొత్తు కలువడాన్ని గూర్చి అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ఫిలిప్స్ టాల్బాట్ ఈ విధంగా తెలిపారు. పాకిస్థాన్‌కు చైనా పొత్తువల్ల శాశ్వతాలికంగా కొన్ని ప్రయోజనాలు సిద్ధించినా సమస్త్రితుడైన చైనాకు ఎక్కువ లాభం కలుగుతున్నది. అందువల్లయునైటెడ్ స్టేట్సు ఈ వ్యవహారంలో అందోళన చెందుతున్నది. కమ్యూనిస్టుచైనాతో సంబంధాలను పాకిస్థాన్ పెంచుకోవడాన్ని గూర్చి పలుమార్లు పాకిస్థాన్‌నుయునైటెడ్ స్టేట్సు హెచ్చరించింది.

— —

లండన్, జూన్ 11

జులైదిన నయాసాల్యాండ్‌కు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలన్నబిల్లు చట్టంగా గత రాత్రి నుండి రూపొందింది. నయాసాల్యాండ్ ఇక ముందు మలాలిగా వ్యవహరింపబడుతుంది.

జాంబియా రిపబ్లిక్‌గా స్వాతంత్ర్యం పొందనున్న ఉత్తర రొడీషియా

న్యూఢిల్లీ, జూన్ 11

ఆఫ్రికాలోని నదులన్నింటిలోనూ పెద్దదయిన జాంబజీకి ఉత్తరాన ఉన్న ఉత్తర రొడీషియాకు ఐక్యరాజ్య సమితి దినోత్సవం అక్టోబరు 24 న స్వాతంత్ర్యము లభించుతుంది. జాంబియా అని ఈ కొత్త రాజ్యము పేరు.

మధ్యాఫ్రికా సమాఖ్యలో దక్షిణ రొడీషియా, న్యాసాలెండ్‌లలో కలిసి ఉండేది ఉత్తరరొడీషియా ఆసమాఖ్య రద్దు గందరగోళంలో ఒక్క సంగతి చాలామంది విస్మరించారు. దేశపరిపాలనాధికారాలన్నీ దక్షిణ రొడీషియాకు ఉండగా ఉత్తర రొడీషియా న్యాసాలెండ్‌లు బ్రిటన్ రక్షిత ప్రాంతాలుగా ఉండినవి.

ఉత్తర రొడీషియాకు ప్రత్యేక ప్రభుత్వం ఉన్నది. సమాఖ్య అధికారాలు వర్తించని వ్యవహారాలన్నింటినీ ఆ ప్రభుత్వం నిర్వహించినది. మలవి రాజ్యంగా జూలై 6న స్వాతంత్ర్యము పొందుతున్న న్యాసాలెండ్‌లో వలెనే ఉత్తర రొడీషియాలో కూడా క్రమముగా రాజ్యాంగ సంస్కరణలు అమలుజరిగినవి. పరిపాలనా నిర్వహణ మండలి అనధికార సభ్యులు ఎక్కువ మంది ఉండే పద్ధతి 1959లో అమలులోకి వచ్చినది- ప్రజా ప్రతినిధులు ఎక్కువమంది ఉండే లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడినది.

సమాఖ్యలో ఉంటూండగానే 1962 లో ఉత్తర రొడీషియాలోఆఫ్రికన్ ప్రతినిధులు యెక్కువ మందుండే ప్రభుత్వమేర్పడినది. సమాఖ్యనుంచి విడిపోయే హక్కు తనకు గలదని ఆ ప్రభుత్వమే అన్నది. ఆ హక్కును గుర్తించినది బ్రిటన్.

ఈసంవత్సరం జనవరిలో వయోజన వోటింగ్ పద్ధతిలో జరిగిన యెన్నికల్లో లెజిస్లేటివ్ అసెంబ్లీలోని 75 స్థానాల్లో 55 స్థానాలను యునైటెడ్ పార్టీ గెలుచుకున్నది

స్వతంత్రజాంబియారాజ్యాంగంలో చాలా విశేషాలున్నయ్.

శాసనసభ్యులలో గట్టి విశ్వాసము ఉన్నది డాక్టరు కౌండాకు, తనదేశానికి కామన్ వెల్త్‌లో సభ్యత్వం కావాలనే కోరికను వ్యక్తం చేశారు. తనదేశానికి విశేషించి స్వాతంత్ర్యం లభించిన తొలి రోజులలో బ్రిటన్ కామన్ వెల్త్‌లోని ఇతర దేశాలూ సాంకేతికసహాయమూ ఇతర సహాయమూ అందజేయడము అవసరమన్నారు.

ఇప్పటికే చాలా అభ్యున్నతి ప్రణాళికలను సంకల్పించినది ఉత్తర రొడీషియా ప్రభుత్వం. 1961-66 సంవత్సరాలలో పౌ॥ 8,00,00,000 లు ఖర్చు చేసే ప్రణాళికలున్నయ్. ఖనిజసంపద పుష్కలం. ప్రపంచంలో రాగిని ఎక్కువగా తయారుచేసే రాజ్యాలలో నాలుగవది ఉత్తర రొడీషియా.

ఉత్తర రొడీషియా ఆదాయంలో నూటికి 90 వంతులు రాగిగనులనుంచే ఇతర ఆదాయ మార్గాలను అన్వేషించాలి గ్రామాభ్యున్నతి పథకాలూ, పరిశ్రమలను యెక్కువ చేసే పథకాలూ విద్యా సౌకర్యాలవంటివాటిని సత్వరం ఎక్కువచేసే పథకాలూ ఉన్నయ్.

సమాఖ్యలో ఇంతకుపూర్వం కలసి ఉన్నరాజ్యాలతో జాంబియాకు చాలా మంచి సంబంధాలున్నయ్ వాణిజ్యం, జలవిద్యుత్, రవాణా సౌకర్యాల విషయంలో ఇదివరకట్టిపర్యాట్లు ఇప్పుడూ ఉన్నయి ఉత్తర రొడీషియాకు అప్పటి సహకారం ఇప్పుడూ ఉండడం మూడు రాజ్యాలకూ ప్రయోజనకరం.

ప్రశంసనీయమైన మరోసంగతి- జాంబియాలోని వివిధ జాతుల మధ్యా సామరస్యం జాంబియా 2500,000 జనాభాలో 78,000 మంది ఐరోపా జాతీయులు. తమ కొత్త రాజ్యంలో ఐరోపా జాతీయులైన నిపుణులను అట్టిపెట్టుకోవాలనే సంగతిని దాచిపెట్టలేదు డాక్టరు కౌండా.

పార్లమెంటులోని 75 స్థానాలలో ప్రారంభంలో 10 స్థానాలను ఐరోపా జాతీయులకు ప్రత్యేకించుతారు.

జాంబియా రిపబ్లిక్ మొదటి అధ్యక్షుడు డాక్టరు కౌండా కావడం భాయమనిపిస్తుంది. ఆ పదవికి ఆ దేశంలో వారికంటే అర్హులైన మరొక వ్యక్తి తనిపించదు. ఆఫ్రికాలోని ప్రముఖ నాయకులలో డాక్టరు కౌండా ఒకరని ఒక పెద్ద పారిశ్రామికుడు అభివర్ణించినాడు. కార్యదక్షుడు. వాస్తవాలు తెలిసి మసులుకునే నాయకుడు. తన దేశానికిగల అవకాశాలూ ఎదుర్కొనే సవాళ్ళూ వారికంటే మరెవరికీ ఎక్కువగా తెలియదు.

— —

శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి

న్యూఢిల్లీ, జూన్ 11

ప్రధాని లాల్ బహాదర్ శాస్త్రి నిన్న హోం మంత్రి నందాను కలిశారు, తరువాత వీరు ఇందిరాగాంధిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణసిన్హాను కలిశారు.

మహిళల జీవనోపాధికి ఉత్తమ కృషి

లెట్టి సంస్థ శతవర్ష కృషి

పశ్చిమబెర్లిన్, జూన్ 11

1866లో విల్‌హెల్మ్ అడోల్ఫ్ లెట్టి "మహిళల జీవనోపాధికి సహాయపడుసంస్థ. ఆయనకు అవివాహితలైన ముగ్గురు కుమార్తెలు, బాలవితంతువు అయిన మరొక కుమార్తె వున్నారు. అందువల్ల మహిళలకు జీవనోపాధి కల్పన ఎంత అవసరమో ఆయనకు స్వయంగా అనుభవం. విద్యాలోపత లుగాను, లేదా గృహాలలో పని చేసేవారుగాను, మినహా మరొక రకమైన అవకాశం వారికి లేదు.

అందువల్ల మహిళలకు శాస్త్రీయ రంగంలోను, కళితర రంగాలలోను శిక్షణ అవసరమని లెట్టి ప్రతిపాదించినందున ఈ సంస్థకు ఆయన పేరు పెట్టారు. ఈనాడు ఈ సంస్థ జర్మనీలోఉత్తమంగా పెద్ద ఉత్తమమైన మహిళా విద్యాసంస్థగా వుంది. దీనిని నూరేళ్ళనాడు వాణిజ్యం, అలంకరణలు, అతరాలకూర్పు, చేతివృత్తులు, గృహనిర్వహణ, బట్టలు కలుపచేయడము, ఇస్త్రీ చేయడం వగైరాలలో పాఠశాల ఏర్పాటు జరిగింది. ఈనాడు పశ్చిమబెర్లిన్ లెట్టిసంఘం, పెక్కు పాఠశాలలో దేశంలోని విదేశాలనుంచి వచ్చిన 1800 మంది విద్యార్థినులకు శిక్షణ యిప్పిస్తున్నది, దూరప్రాచ్య దేశాల విద్యార్థినులు కూడా దీనిలో వున్నారు. అయితే వీరు ముందుగా గొతేసంస్థలో చేరి, జర్మన్ భాషను చేర్చినవారై వున్నారు.

ఈలెట్టి సంఘం ఒక కళాశాలకాదు విశ్వవిద్యాలయంకూడాకాదు దీనిలో చిన్న బాలికలకు ప్రకృతి శాస్త్రం, వాణిజ్యం, గృహ నిర్వహణ, కళితర వృత

స్త్రీలూ - శాస్త్రవిజ్ఞానమూ

మూడు వందల ఏళ్ళ క్రితమే జె. ఎ. కొమెనియస్ అనే చెక్ పండితుడు (1592-1670) శాస్త్రవిజ్ఞాన రంగంలోనూ, పౌర జీవిత రంగంలోనూ స్త్రీలకు సమాన హక్కు లుండాలని అన్నారు. అయితే ఆయన విజ్ఞప్తి యీ శతాబ్దములో ఫలించింది. స్త్రీలు పూర్తి విద్య నభ్యసించి పురుషులతో సమానముగా అన్ని రంగాలలోనూ ముందుకు వచ్చి తమ ప్రతిభను వెల్లడిస్తున్నారు.

చెకోస్లావేకియాలో ప్రతిశాస్త్ర విజ్ఞాన శాఖలలోనూ స్త్రీలు పని చేస్తున్నారు. (ముఖ్యంగా వైద్య రంగంలో. ఈనాడు వైద్య విద్యార్థులలో 60 శాతము యువతులు ఉన్నారు.) వారు ఉన్నత పదవులలో కూడా ఉన్నారు. ఉదాహరణకు చెకోస్లావాక్ శాస్త్రవిజ్ఞాన పరిషత్తుకు చెందిన ఔషధ విజ్ఞాన సంస్థకు ప్రొఫెసర్ ఎలెనా రాస్కోవా డైరెక్టరుగాఉన్నారు. ఆమె అనేక కొత్త మందులను కనిపెట్టారు. ఔషధ విజ్ఞానాన్నిగూర్చి చాలా గ్రంథాలు రచించారు.

మార్సెలా ఆంద్రోలోవా

చెకోస్లావాక్ శాస్త్రవిజ్ఞాన పరిషత్తు రసాయనిక విజ్ఞానశాఖకు డిప్యూటీఅధ్యక్షురాలుగా, డాక్టర్ జోరా సోర్మోవా పనిచేస్తున్నారు. ఆమె చేసిన పరిశోధనలకై చాలా బహుమతులు కూడా లభించాయి.

పేర్ సైటాలజీ విజ్ఞానములో బోజెనా ఎన్ గార్డోవా ప్రముఖ వ్యక్తి. శాలేయ వ్యాధులకు కారణమయిన గౌర్డ్ పదార్థకు సంబంధించిన పరిశోధనలు సాగిస్తున్న ప్రముఖ శాస్త్రవేత్తలలో ఆమె కూడా ఒకరు.

అయితే అన్ని విజ్ఞాన శాఖలలోనూ స్త్రీలు పురుషులతో సమానముగా పయికి వస్తున్నారా, అని పురుషులు సందేహం వెలిబుచ్చవచ్చును. కాని యీ సందేహానికి ఆధారంలేదు. అనేక మంది స్త్రీలు అనేక విజ్ఞాన శాఖలలో వున్నత పదవులలో వున్నారు. ఉదాహరణకు స్లొవాకియాలోని స్కాల్నేట్ ప్లెసో ఖగోళ విజ్ఞాన సంస్థ డైరెక్టరు డాక్టర్ లుడ్మిలా పాజ్డుపకోవా అనే మహిళ గత ఇరవై ఏళ్ళ నుండే సౌరపదార్థ విజ్ఞానంలో పరిశోధనలు జరుపుతూంది.

ఆమె అయిదు కొత్త తోకచుక్కలను నిపెట్టింది. 1951 ఫిబవరి 4 న కనిపెట్టిన ఒక తోకచుక్కకు, కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ ఖగోళ విజ్ఞాన సమాఖ్య సమావేశం ఆమె పేరే పెట్టాలని నిర్ణయించింది. ఆమె సౌరప్రక్రియల గురించీ, సూర్యునిలోని నల్లని మచ్చల గురించీ అనేక పరిశోధనలు జరిపింది. ఆమె చెకోస్లావాకు ఖగోళ విజ్ఞాన సంఘానికి అధ్యక్షురాలు, ప్రపంచ శాంతి సంఘంలో సభ్యురాలు; అనేక చెకోస్లావాకు ప్రభుత్వ బహుమతుల నందుకున్నది.

ఇలా ఎంత మందినిగురించి అనా వాయచ్చును. అణువిజ్ఞాన పరిశోధనా సంస్థలోనూ, భూ పదార్థ విజ్ఞాన సంస్థలోనూ, పదార్థ విజ్ఞాన సంస్థలోనూ అనేక యితర సంస్థలలోనూ చాలా మంది స్త్రీలు పని చేస్తున్నారు. ప్రస్తుతం చెకోస్లావాక్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తులో 150 మంది స్త్రీలు పనిచేస్తున్నారు.

పయిన పేర్కొన్న మహిళలకే కాకుండా అనేక మంది యితరులకు కూడా ప్రభుత్వ బిరుదులూ, పతకాలూ లభించాయి. 1956లో డాక్టర్ అదేలా కొఛనోవ్‌స్కోకు పదార్థ విజ్ఞానంలో జరిపిన పరిశోధనలకూ, 1961లో జీవశాస్త్ర విజ్ఞాన సంస్థకు చెందిన డా. లాంగెరోవా, డా. ఓటీలిస్కోవా, డా. హాస్కోవాలకూ; 1959లో జీవశాస్త్ర విజ్ఞానంలో నూతన విషయాలు కనిపెట్టినందుకు డా. జిరీనా వాంకోవాకూ, తదితరులకూ ప్రభుత్వ బహుమతులులభించాయి.

మానవ శాస్త్రవిజ్ఞానములో కూడా స్త్రీలు అనేక విజయాలు సాధించారు. ఉదాహరణకు ఫ్లాస్తా హిల్కా జపాను దేశపు చరిత్ర జపాను భాష వ్యాకరణం రచించింది. ఆమె ప్రాగ్ విశ్వవిద్యాలయంలో కూడా దూర ప్రాచ్య భాషలు, చరిత్ర బోధిస్తున్నారు.

1934లో చెకోస్లావాకియాలో యూనివర్సిటీ అధ్యాపకురాలుగా ఒకే ఒక స్త్రీ వుండేది. ఈనాడు దేశంలో 35 మంది మహిళలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగానూ, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగాను పనిచేస్తున్నారు.

శాస్త్ర విజ్ఞాన ప్రగతికి చెకోస్లావాక్ స్త్రీలు కూడా తమ వంతుకు బాగా దోహదం చేస్తున్నారు.

ఉక్కు కర్మాగారాలు, విదేశ సహాయము

ఒక సంవత్సరం క్రితం, భిలాయ్ ఉక్కు కర్మాగారములో పనిచేసే కార్మికులు ఒక పెద్ద విజయాన్ని సాధించారు. ఆయేడాదికి పూర్తి చేయ వలసిన పనిని మూడు వారాల ముందుగానే పూర్తి చేశారు. 11 లక్షల టన్నుల పోత ఇనుమును, 10 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేశారు. దేశములోనున్న ఉక్కు కర్మాగారాలన్నిటిలోను భిలాయ్ కర్మాగారమే అగ్ర స్థానం వహిస్తోందన్నది అందరూ అంగీకరించిన సత్యమే. అప్పటికి, పశ్చిమ జర్మనీ, బ్రిటనుల సహాయంతో నిర్మింపబడిన రూర్కేలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు రెండూ కలిసి ఎంత పోతఇనుమును, ఉక్కును ఉత్పత్తి చేశాయో అంతా ఒక్క భిలాయ్ కర్మాగారం ఉత్పత్తి చేసింది.

భిలాయ్ కర్మాగారం దేశానికి ఒక్క పోత ఇనుమును, ఉక్కును, చుట్టఇనుమును మాత్రమే ఇవ్వడం లేదు. నత్రజని ఎరువులు, రసాయనిక పదార్థాలు, గ్యాసు, కోల్ తారు, బెంజిన్ మొదలయినవాటిని కూడా ఇస్తోంది. భారతీయ పతికలు భిలాయ్ కర్మాగారాన్ని ఇనుము ఉక్కులతో కలిసిన వ్యాపార సంస్థ అని అభివర్ణించడములో ఆశ్చర్యంలేదు. ఆ కర్మాగారాన్ని పెద్ద ఎత్తున విస్తృతపర్చే కార్యక్రమం నిరుడు ప్రారంభమయింది. 1965 నాటికి భిలాయ్ కర్మాగారం సాలుకి 25 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది.

భిలాయ్ ఉక్కుకర్మాగారాన్ని నిర్మించడానికి సోవియట్ యూనియన్ భారత దేశానికి సహాయము చేయాలని నిశ్చయించిన తరువాతనే పశ్చిమ జర్మనీ, బ్రిటనులు రూర్కేలా, దుర్గాపూర్ కర్మాగారాల నిర్మాణానికి సహాయం చేయడానికి అంగీకరించాయనేది గమనించవలసిన విషయం. భారత ప్రభుత్వము బొకారోలో నాల్గవఉక్కు కర్మాగారాన్ని నిర్మించ దలచిందని ప్రకటించిన తరువాత అమెరికా కూడా రంగంలోకి వచ్చింది. అయినప్పటికీ. అనేక సంవత్సరాల పాటు వాగ్దానాలుచేసి, దీర్ఘసంప్రదింపులు జరిపి చివరకు దానికి పెట్టుబడి పెట్టడానికి నిరాకరించింది. ఇటీవలనే సోవియట్ యూనియన్ బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో భారతదేశానికి సహాయముచేయడానికి అంగీకరించింది.

"సహాయపడే" నాటో మిత్రుడు

ముల్తానులో పాకిస్తాన్ నిర్మించదలచిన ఉక్కు కర్మాగారం మాట ఏమిటి? పాకిస్తాన్ ప్రభుత్వం, అమెరికా, బ్రిటను, పశ్చిమ జర్మనీలను సహాయం కోసం పదే పదే అర్థించింది. పాకిస్తానుకు ఆ ఉక్కు కర్మాగారం చాలా అవసరం. ఎందుచేతనంటే ఆ దేశంలో అది లేనిదే ఇంజినీరింగుగాని, ఇతర ముఖ్య పరిశ్రమలు గాని అభివృద్ధి చెందజాలవు. అయినప్పటికీ అమెరికా తదితర పశ్చిమ రాజ్యాలు పాకిస్తానుకు సహాయం చేయ నిరాకరించాయి. తరుణ దేశాలలో వారు ఆహార పదార్థాలు, బట్టలు మొదలయిన పరిశ్రమలలో పెట్టుబడి పెట్టదలచారు. ఎందుచేతనంటే అవి వారికి తక్కువ కాలములో ఎక్కువ లాభాలు గడించి పెడతాయి. ఎక్కువధరలకుఇనుమును, ఉక్కును కొనుక్కోడానికివారు పాకిస్తానుకు అప్పులు యిస్తారు.

పాకిస్తాను మిలిటరీ అవసరాలకు అక్కరకా పెద్ద పెద్ద అప్పులను ఇస్తుంది. కాని పాకిస్తాను పెట్టుబడి సరకులను ఉత్పత్తి చేసే పరిశ్రమలను స్థాపించ దలచాననిచెప్పినప్పుడు అమెరికా ఇతర పశ్చిమ దేశాలు అది వినిపించుకోవు. పాకిస్తాను ఉక్కు, నూనె, రసాయనిక పరిశ్రమలు మొదలయిన వాటిని నిర్మించుకునేప్రయత్నాన్ని పశ్చిమ రాజ్యాల వారు అనేక వంకలతో నిరోధిస్తున్నారు. ఎందుకంటే పాకిస్తాను వాటిని నెలకొల్పుకుంటే ఆ దేశములో తమకు ఒక పెద్ద మార్కెట్ పోతుంది. "పాకిస్తాను టైమ్స్" పత్రిక చెప్పినట్టు పశ్చిమ రాజ్యాలుచేసే సహాయం పాకిస్తాను పురోగమనానికితోడ్పడదు. నాటో సంస్థకు (ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థకు) ముడి సరుకులను సప్లయి చేస్తూ హీనముగా బతికే దేశంగా తయారు చేస్తుంది.

(సోవోస్తి వార్తా సంస్థ)

కనిపించని రోడ్డు!

న్యూఢిల్లీ, జూన్ 10

చిన్నప్పుడెప్పుడో కనిపించనిమనిషి అని హెచ్. జి. వెల్సు రచించినపుస్తకం చదివి ఉంటారు. కాని కనిపించని రోడ్డుఅంటే ఆశ్చర్యంగానే వుండవచ్చు. అలా టికనిపించనిరోడ్డు నొకదానిని పశ్చిమ జర్మనీలో వేస్తున్నారు.

హేగెన్ నగరంలో ఒక పెద్ద అనుపతిచుట్టూ, యిటువంటి రోడ్డు ఒకటి వేస్తున్నారు. ప్రకృతి సౌందర్యాలకి భంగం కల్గకుండా, లారీలు, ఆంబులెన్సుకార్లు రావడానికి వీలయిన రోడ్డు నిర్మించడమే వారి ఆశయం ఈరోడ్డు కోసమని ప్రత్యేకమయిన సిమెంటు కాంక్రీటు స్లాబులుతయారు చేశారు. వీటిలో మట్టితో నింపడానికి పచ్చగడ్డి పెంచుతారు. ఆ పచ్చగడ్డి పెరిగి పచ్చదనం పరుచుకుపోతుంది. అలా ఆ ప్రదేశం అంతా పచ్చగా కనిపిస్తుంది. కాని ఆ పచ్చదనం కింద రోడ్డు వుంటుంది. ఆ రోడ్డు మీద కార్లు పరుగెడుతూ వుంటాయి. ఆ రోడ్డు మీద వెళ్ళే కార్లు కనిపిస్తాయి. కాని ఆ రోడ్డు కనిపించదు.

పరుగుపోటీలకై వాడే బ్రిటన్‌లో తయారైన క్రొత్త మోటార్ సైకిల్ "ఇదిరాయల్ ఎన్ఫీల్డ్ తయారీది"

16 సంవత్సరాల వయస్సు గల ఈ నల్లరు బ్రిటిష్ బాలికలు ఈ మధ్య జరిగిన అంతర్జాతీయ ఈత పోటీలలో పాల్గొన్నారు.

భారతీయ విద్యాసంస్థలకు సోవియట్ పాఠ్యగ్రంథాలు

ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక సంఘం తీసిన లెక్కల ప్రకారం పుస్తక ప్రచురణలో సోవియట్ యూనియన్ దే అగ్రస్థానం. ఆ దేశంలో నిమిషానికి 8 వేల పుస్తకాల చొప్పున ప్రకటింపబడుతున్నాయి.

వాటిలో ఉన్నత విద్యా సంస్థలకోసం, ప్రత్యేక పాఠశాలలకోసం ప్రచురింపబడే పాఠ్యగ్రంథాల సంఖ్య 29 శాతం పెరిగింది.

సోవియట్ యూనియన్‌లో వివిధ విద్యా శాఖల కొరకు ఇంగ్లీషులో ప్రచురింపబడిన పాఠ్యగ్రంథాలు 100కి పైగా వున్నాయి. వాటిలో చాలా పుస్తకాలు భారతీయ విద్యా సంస్థలలో పాఠ్యగ్రంథాలుగాను రెఫరెన్సు గ్రంథాలుగాను నిర్ణయింపబడ్డాయి.

సోవియట్ ప్రజలలో అభివృద్ధికరమైన భావాలను పెంపొందించడానికి, విజ్ఞాన శాస్త్రము, సాంకేతికశాస్త్రము సాధించిన విజయాలను వారికి తెలియజేయడానికి, వారి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడానికి. ఒక శక్తిమంతమైన సాధనముగా పారస్వతం అద్భుతమైన పాత్రను నిర్వహిస్తోంది.

సోవియట్ యూనియన్‌లో యీనాడు ప్రతి 100 మంది పౌరులకు 570 పుస్తకాలు 86 వార్తా పత్రికలు చొప్పున ప్రచురింపబడుతున్నాయి. 1913లో 62 పుస్తకాలు 2 వార్తా పత్రికలు చొప్పున మాత్రమే వెలువడుతూ వుండేవి.

1962లో సోవియట్ యూనియన్ 81 సోవియట్ భాషలలోను, హిందీ, ఉర్దూ, తమిళం, తెలుగు, బెంగాలి, మరాఠి మొదలయిన భారతీయ భాషలలోసహా 80 విదేశీ భాషలలోను పుస్తకాలను ప్రచురించింది,

అందరికీ అందుబాటులో

సోవియట్ సారస్వత సంపద ఒక్క సోవియటు ప్రజలకేగాక బహుముఖ సోవియట్ జీవితంతో పరిచయంగల లక్షలాది విదేశస్థులకు కూడ అందుబాటులో వుంటుంది. యుద్ధము, శాంతి స్థాపించ సోషలిస్టు వ్యవస్థయొక్క అభివృద్ధి, దాని పాత్ర, కార్మికవర్గ ఉద్యమం, కమ్యూనిస్టు ఉద్యమము జాతీయ విమోచన పోరాటం. వీటి అభివృద్ధి, ఎత్తుగడలు మొదలయిన వాటికి సంబంధించిన సమస్యలపై సోవియట్ దృక్పథం ఏమిటో తెలుసుకోవడముకోసం విదేశాలలో చాలామంది సోవియటు గ్రంథాలను అత్యంత ఆసక్తితో చదువుతున్నారు.

సోవియట్ యూనియన్‌లో ప్రచురింపబడే పుస్తకాలలో వైజ్ఞానిక, విద్యా విషయక గ్రంథాలు ముఖ్యంగా పాఠ్యగ్రంథాలు ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమిస్తాయి. విజ్ఞాన శాస్త్రము సాంకేతిక శాస్త్రము సాధించిన తాజా విజయాలన్నీ ఆ పుస్తకాల్లో వుంటాయి.

ఈ పుస్తకాలన్నీ ఇప్పుడు భారత దేశంలో ప్రవేశపెట్టబడుతున్న మెట్రిక్ విధానాన్ని అనుసరించే వాయబడ్డాయి.

భారతదేశంలో వివిధ విద్యా సంస్థలలో 18 సోవియట్ గ్రంథాలు పాఠ్యగ్రంథాలుగాను, మరో 100 గ్రంథాలు సప్లిమెంటరీ పుస్తకాలుగాను సిఫారసు చేయబడ్డాయి. తత్వశాస్త్రము మీద, సామాజిక ఆర్థిక విషయాలమీద వ్రాయబడిన కొన్ని సోవియటు పాఠ్యగ్రంథాలు భారతీయ విశ్వవిద్యాలయాలలో కూడ పాఠ్య పుస్తకాలుగాసిఫారసు చేయబడ్డాయి. ఉదాహరణకు "లెనిన్ రచనలు" పాట్నా విశ్వవిద్యాలయ లో సిఫారసు చేయబడ్డాయి. "పాణినిశాస్త్రం" అనే స్కూలు పుస్తకం హిమాచల ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలచే పాఠ్యగ్రంథంగా అంగీకరించబడింది.

విదేశస్థులు రష్యన్ భాషను నేర్చుకోడానికి అనువుగా సోవియటు ప్రచురణాలయాలు. వరుసగాకొన్ని పాఠ్య పుస్తకాలను, రిఫరెన్సు పుస్తకాలను ప్రచురిస్తున్నాయి.

విరివిగా అనువాదాలు

సోవియటు పాఠ్యగ్రంథాలను విదేశ భాషలలోకి అనువదించడమనేది చాలా విరివిగా జరుగుతోంది. ప్రత్యేకించి భారతదేశంలో అది ఒక ప్రత్యేక విషయం అయింది. ఢిల్లీలోని హిందూస్థాన్ పబ్లిషింగ్ హౌస్సేవను, ప్రముఖ సోవియటు విజ్ఞాన శాస్త్రజ్ఞులచే రచింపబడిన 20 విజ్ఞానశాస్త్ర గ్రంథాలకుపైగా అనువదించి ప్రచురించింది. అలాగే 1963లో ఢిల్లీలోని మరో ప్రచురణాలయమైన రాజ కమల్ ప్రకాశన్ అనే సంస్థ, సోవియటు పెద్దబడి పాఠశాలల్లో పాఠ్య గ్రంథాలుగా ఉపయోగింపబడే 8 రసాయనిక శాస్త్రపుస్తకాలను ఇంగ్లీషులో ప్రచురించింది. గత సంవత్సరం భారత ప్రభుత్వ విద్యాశాఖకు చెందిన హిందీ డైరెక్టోరేటుతో ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారము విజ్ఞాన శాస్త్రానికి, సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన 25 పుస్తకాలు హిందీలోకి అనువదించి ప్రచురింపబడ్డాయి.

మాస్కో పుస్తక ప్రచురణాలయాలు సోవియట్ రచయితలు హిందీలోను ఇతర భారతీయ భాషలలోను రచించిన గ్రంథాలనేగాక, భారతీయ ప్రామాణిక గ్రంథాలకు రష్యన్ అనువాదాలను కూడా విరివిగా ప్రచురిస్తున్నాయి.

భారతీయ సారస్వతానికి సోవియట్ యూనియన్ రెండవ మాతృదేశం అయిందని కూడా చెప్పబడుతోంది.

నౌకాదళ విమాన స్క్వాడ్రన్లు

గోవాలో దబోలింకు తరలింపు

న్యూఢిల్లీ, జూన్ 10

ఈనెల 18 నుంచి భారత నౌకాదళానికి గోవాకు సమీపములోని దబోలింలో కొత్త నౌకాదళ విమాన కేంద్రం సమకూడుతుంది. ఆనాటి నుంచి నౌకాదళ విమాన స్క్వాడ్రన్‌లు కోయంబత్తూరు సమీపంలోని సూలూర్ నుంచి అక్కడికి తరలించ బడుతాయి.

సుమారు మూడేళ్ళ క్రితము సూలూర్‌లో పనిచేయ నారంభించిన "ఐ.ఎన్.ఎస్. హన్స" అన్న నౌకాదళ విమాన కేంద్రాన్ని ఈ దబోలింలో శాశ్వతంగా ఏర్పాటు చేస్తారు. సూలూర్‌లోని విమానాశ్రయాన్ని నౌకాదళం, భారత విమాన దళంతో కలిసి యింత వరకు వినియోగించుకుంటున్నది.

మార్మగోవా నౌకాశ్రయానికి, సముద్ర తీరానికి సమీపంలో వుండటంలో, ఈ దబోలిం నౌకాదళ విమాన కేంద్రంగా బాగా తగియున్నది. నౌకా పర్యవేక్షణలకూ, అరేబియా సముద్రములో నౌకా విన్యాసాలు జరుగుతుండగా నౌకాదళ విమానాలకు తగు సౌకర్యాలు సమకూర్చుటానికి ఇది వినియోగ పడుతుంది.

ప్రాచీనకాపు గుప్త ధనాగారం రోతెన్‌బర్గ్ నగర విశేషం

రోతెన్‌బర్గు, జూన్ 10

టౌబర్ మీద వున్న రోతెన్‌బర్గు నగరం చుట్టూ కొన్ని కిలోమీటర్ల గోడవుంది. దానికి అక్కడక్కడ బ్రహ్మాండమైన గేట్లు, శిఖరాలు (టవర్స్) వున్నాయి. లోపల సుందరంగా నిర్మించిన కలపగృహాలు, గోథిక్ చర్చీలు వున్నాయి ప్రాచీనమైన మార్కెటుకు ఎదురుగా బ్రహ్మాండమైన పురమందిరం వుంది.

మధ్యయుగంలో రోతెన్‌బర్గు ధనవంతమైన పట్టణం. ఉత్తర-దక్షిణాలు తూర్పు పడమరలను కలుపుతూ ఐరోపాలో వ్యాపార మార్గాలను కలిగివుండిన ఈ నగరంలో పెక్కుమంది ధనవంతులు వుండేవారు. ఇది స్వేచ్ఛ లభించిన పట్టణం. ఒక ప్రభువు, ఒక రాజు అంటూలేక రీచ్ కైజర్ పట్ల భక్తి కలిగివుండేది. అవిశ్రాంతలేని రోజులు తరచు శత్రువుల బాధ వుండేది. కొన్ని సందర్భాలలో విదేశ సైనికుల వశంలో వుండేది అంతే కాదు, దొంగల భయంకూడా అధికం. అది 14వ శతాబ్దం కనక ఉక్కుపెట్టెలు అనేవి ఇంకా అందుబాటులో లేవు కనుక నగరంలోని బంగారం-ధనం భద్రంగా నిల్వ చేయడమనే సమస్య ఒకటి ఏర్పడింది.

ఈ సమస్యను పురమందిర నిర్మాత తీర్చారు. ఇది సామాన్యంగా ఎవ్వరికీ అంతుపట్టదు దట్టమైన పురమందిరం గోడలకు మధ్య కొన్ని చదరపు అడుగుల జాలీని వదిలిపెట్టారు. ఆ విధంగా పెద్ద భవనం మధ్యగా కొంత జాలీ స్థలం వుంది దీనిలో ఒక మనిషికూడా పట్టడు. దానిపైన వుండే చిన్న కిటికీ నుంచి శాస్త్రవెలుతురులోపలికివస్తుంది. రోతెన్‌బర్గు నగర చరిత్రలో ఇది నిర్వహించిన పాత్రను తెలుసుకోనకుండా వెళ్ళిపోవడం జరుగుతుంది.

కాని ఆనాటి రోతెన్‌బర్గు పురప్రజలకులు చతురులు తమ ధనాన్ని దొంగలకంటపడకుండా జాపాడడానికి గాను పురమందిరంలోవున్న ఈ గదిని చక్కగా వినియోగించుకున్నారు. దీనిని తెలివిగా కప్పివుంచారు. ఈ గదికి దారితీసే చిన్న తలుపుకు గోడ జాగికం అంటించి, దానికి ఎదురుగా పురపాలక రికార్డుల బీరువాలు వుంచారు. ఈ రికార్డుల ఆఫీసును ఒక గదిగా మార్చి, రెండు పెద్ద తలుపులు అమర్చి, ఇనుపకడ్డీలువేసి, పెద్ద తాళాలతో బంధించారు. ఎవ్వరైనా ఒక దొంగ ఒకవేళ ఇవన్నీ తెరుచుకొని లోపల ప్రవేశించినా, ఈనాటి పేటకునివలెనే, ఆనాటి గుడిదొంగకుకూడా గుప్త ధనాగారం కనిపించేదికాదు. కాగా ఎబుకలు, దుమ్ము, బూజుతో వున్న ఈగది అతనికి చీకాకు కూడా కలిగించేది. అక్కడ కిటికీకి బిగించిన పెద్ద జాలిరచట్రం అతనికంటపడేదికాదు. అందులోనే రోతెన్‌బర్గు ధనం నిక్షిప్తమైవుందని అతనికి తెలియదు.

పురపాలకుల ఏర్పాటు ఆ కాలానికి పనికి వచ్చింది. 17వ శతాబ్దంలో సంభవించిన యుద్ధములో కూడా ఇదెవ్వరికీ చిక్కలేదు. గత శతాబ్దంవరకు ఎవ్వరి కంటపడకుండా ఇది వినియోగంలో వుంది. ఆ తర్వాత మార్పు వచ్చింది. పట్టణం బీదదై పోయింది. పురపాలకులు స్వల్ప ఆదాయం భద్రపరచడానికి బ్యాంకులుసరిపోయాయి. అయినప్పటికీ పురమందిరం మధ్యలో నేటికీ ఆనాటి గుప్తధనాగారపు గది వుంది. పట్టణ చరిత్రలో అది నిర్వహించిన పాత్ర తెలిసినవారు కూడా అక్కడ ఇప్పుడు కొంతమందిమాత్రమే వున్నారు.

(యు పి. యస్.)

జూన్ 16న ఆంధ్ర రత్న జయంతి

అమలాపురం, జూన్ 11

శ్రీ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 76వ జయంతి శేష్ఠ శుక్ల చతుర్థి 18-6-64 తేదీనాడు జరుపవలసియున్నదని శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు తెలుపుతున్నారు.

వనమహోత్సవము. వ్యాసరచన పోటీలు

హైదరాబాద్, జూన్ 10

15వ వనమహోత్సవం సందర్భంగా ఫారెస్టు యుటిలైజేషన్ అధికారి కార్యాలయంలో 1964 జూన్ 28వ తేదీన ఉదయం 9 గంటలకు మాధ్యమిక పాఠశాల విద్యార్థులు [6వ స్టాండర్డు నుంచి 8వ స్టాండర్డు వరకు] కొరకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో వ్యాసరచన పోటీలు జరుపుతారు. అభ్యర్థులు తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్దనుంచి సర్టిఫికెట్లు తేవాలి ఒక్కొక్క భాషలో రెండు బహుమతుల (మొత్తం ఆరు బహుమతులు) చొప్పున ఇస్తారు. వ్యాసాన్ని ఏ విషయ మీద వ్రాయవలసింది పోటీ ప్రారంభం కావడానికి ముందుగా ఫారెస్టు యుటిలైజేషన్ అధికారి ప్రకటిస్తారు.

తెలంగాణాలో గ్రామ పంచాయత్ ఎన్నికలు

వనపర్తి

(గోలకొండ పత్రిక విలేఖరి)

వనపర్తి జిల్లాకు ప్రాంతంలోని 14 గ్రామ పంచాయతులకు 4వ విడత ఎన్నికలు ఈ నెల 4వ తేదీతో ముగిశాయి. 4వ విడత ఎన్నికల్లో గ్రామ పంచాయతుల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఆయా గ్రామ సర్పంచు, ఉప సర్పంచుల పేర్లు దిగువనీయబడినవి.

శాఖాపురము: పి. నాగన్న, గోపాల్ రెడ్డి. కంచిరేవుపల్లి: చిన్న చిన్నారెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి. రామకృష్ణాపూర్: జగన్నాథరెడ్డి, అబ్దుల్ కరీం. చిట్యాల: నారాయణగౌడ్, రాములు గౌడ్. అముడబాకుల రంగారెడ్డి, పెద్దశాయిరెడ్డి. తిరుమలాయపల్లి: సాయిరెడ్డి, తిమ్మయ్య. దంతనూరు: బాల్ రెడ్డి, నర్సింలు. నందిపేట: బాలస్వామి, రాంచంద్రారెడ్డి. వెల్టూరు: జి. నారాయణరెడ్డి, జి. తిమ్మారెడ్డి. కమాలుద్దీన్‌పూర్: వెంకటరెడ్డి, వడ్ల బాలకిష్టయ్య. మహమ్మద్ హుసేన్‌పల్లి: (కోరం లేక సర్పంచు ఎన్నిక జరుగలేదు) పామిరెడ్డిపల్లి: సందడి కిష్టారెడ్డి, చిట్యాల మల్లారెడ్డి. బుద్దారము: మల్యాల నారాయణ, వీరయ్య.

తిగుల్‌లో కృష్ణా యూత్‌క్లబ్ ఎన్నికలు

తిగుల్, జూన్ 11

గజ్వేలు తాలూకాలోని తిగుల్‌లో శ్రీకృష్ణా యూత్‌క్లబ్ ఎన్నికలు గ్రామపంచాయతి అధ్యక్షుని ఆధ్వర్యమున జరుపబడినవి.

ఈ క్రింది వారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ కె. ముత్తెంరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కె. అగయ్య, కార్యదర్శి శ్రీ కె. సీతారాంరావు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ మల్లప్ప, సాహిత్యక కార్యదర్శి శ్రీ పి. నాగభూషణ, క్రీడారంగ కార్యదర్శి శ్రీ బి. మల్లారెడ్డి.

కార్యవర్గ సభ్యులుగా

గౌరయ్య, శ్రీపతిరావు, బాల్ కిష్టారెడ్డి, నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు.

పి ప్పెర

పిప్పెర, జూన్ 10

పిప్పెర గ్రామ పంచాయతీ కమిటీకి సర్పంచ్‌గా శ్రీ కె. రాజేందర్, ఉపసర్పంచ్‌గా శ్రీ ఎన్. నర్సిములు ఎన్నికయ్యారు. సభ్యులుగా శ్రీమతి చింత సాయమ్మ, శ్రీమతి చింత కిష్టాయి, శ్రీ కె. రాజేందర్, శ్రీ ఎన్. నర్సిములు, శ్రీ కాశిరెడ్డి సాయన్న, శ్రీ గడ్డం భూమన్న ఎన్నికయ్యారు.

అడవిదాచారం

కరీంనగర్, జూన్ 10

కరీంనగర్ జిల్లాలోని శిరిసాల తాలూకాలోగల అడవి దాచారం గ్రామ పంచాయత్ కమిటీ సర్పంచుగా సిరికొండ బాలకిషన్‌రావు, ఉపసర్పంచుగా వాడే తిరుపతిరెడ్డి, సభ్యులుగా పోన్నమ్ మల్లమ్మగౌడ్, పారిపెల్లి లచ్చమ్మరెడ్డి, గజెల దుర్గయ్య, అక్కుంల రామయ్య, గంధ్ర ముత్యంరావు, మర్రిపెల్లి నర్సాగౌడ్, సిరికొండ సత్యపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వీణవంక

వీణవంక, జూన్ 10

వీణవంక గ్రామపంచాయితీకి ఏకగ్రీవముగా ఎన్నికలు జరిగినవి. 11 మంది సభ్యులలో శ్రీ పాడి సుభాష్ రెడ్డి సర్పంచ్‌గాను, శ్రీ కర్నెకంటి రాజిరెడ్డి ఉపసర్పంచ్‌గాను యేకగ్రీవముగా ఎన్నికైరి.

సభ్యులు:- శ్రీమతి పుష్పమాలా దేవి, శ్రీమతి పత్తి లింగమ్మ, మరియు పత్తి గోపాల్ రెడ్డి, శిగిరెడ్డి లింగారెడ్డి, పుల్లూరి లచ్చయ్య, తదార్ల దశరథం, మేకల రాజయ్య, సమిళ్ళ జాన్, ఓరెం జానయ్య.

విద్యా విషయాల కేంద్ర సలహా సంస్థ

న్యూఢిల్లీ, జూన్ 10

విద్యా విషయాల కేంద్రసలహా సంస్థ మరుసటి సమావేశం 1964 అక్టోబరు 8 నుంచి 12 వరకూ బెంగుళూరులో జరుగుతుంది.

భవనం మీద గొర్రెల పెంపకం

హాంబర్గు, జూన్ 10

ఇక్కడ ఒక పెద్ద గరాజీ యజమాని, చుట్టుపట్ల వారికి సహాయపడడానికి నాలుగు మీటర్ల ఎత్తున గరాజీ భవనం మీద పచ్చిక గడ్డి పెంచాడు. దాని కోతకు కాగల ఖర్చులు తగ్గించడానికి రెండు గొర్రెలను అంత ఎత్తుకు తీసుకుపోయి ఆ పచ్చికలో వదిలాడు. అవి అది మేస్తూవుండడం నగర ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు వింత గొలిపింది. అదొక జంతు ప్రదర్శనశాలగా మారింది. గడ్డి లేనప్పుడు కూడా ఈ గొర్రెలను అక్కడే వుంచి పోషించడానికి నిధి సేకరణ కూడా పట్టణంలో ప్రారంభమయినది. (యు.పి.ఎస్)

అస్పత్రులకు ఉపయోగపడే కొత్త ద్రవం

లండన్, జూన్ 10

ఆస్పత్రులలో అంటు వ్యాధులను వ్యాపింపజేసే క్రిములు ఒక రోగి నుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదాన్ని నివారించడానికి ఉపయోగపడే కొత్త ద్రవాన్ని బ్రిటనులో రూపొందించారు. శుద్ధి చేయడానికి ఇప్పుడు వాడుతున్న ద్రవాలన్నింటి కంటే ఇది శక్తిమంతమయినది.

గంటకు 108 మైళ్ళు పోయే మోటారుకారు

లండన్, జూన్ 10

గంటకు సగటున 108 మైళ్ళు పోయే గాస్‌టర్బైన్ రోవర్ బి. ఆర్.ఎమ్. మోటారు కారుకు కిందటి సంవత్సరం లిమాన్స్‌పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించినది. 1966 లిమాన్స్ పోటీలలో కూడా యీ మోటారు కారు పాల్గొంటుంది. కిందటి సంవత్సరము పోటీలలో పాల్గొన్న ఈరకము కారులో కొన్ని మార్పులు చేసి ఈసంవత్సరం పోటీలకు నిలబెడుత



మా సినిమా ప్రతినిధి

'ముపీ' కాదు 'మూవ్‌మెంటు'

సయాసన్సార్ వారి రాష్ట్రపతి పతక స్వీకృతినందిన "శహర్ ఔర్ సప్నా" చిత్రం చూసిన కొందరు దాన్ని "ముపీ" (చలన చిత్రం) కాదు ఒక "మూవ్‌మెంటు" (ఉద్యమం) అని ప్రశంసించినట్లు గతవారం ఆ చిత్రంలో నటించిన భాగస్వామి అన్వర్ హుసేన్ తెలిపిన అంశం చిత్రం చూసిన తర్వాత నూరు పాళ్ళు నిజమనిపించింది.

పూర్తి కథా చిత్రపు నిలువలతో "శహర్ ఔర్ సప్నా" ను కేవలం లక్షా 75 వేలతో ఖ్వాజామహ్మద్ అబ్బాస్ మరి 14 మందికలిసి సహకార స్ఫూర్తితో నిర్మించారు. ఇది నిజంగా ప్రశంసనీయమైన ఉద్యమమే. చిత్రం వెనుకనున్న ఉద్యమానికి విలువలుకట్టి చిత్రాన్ని అభిమానించడం నేటి చలన చిత్రరంగం మార్గాన్ని మార్చుకోవాలనుకొనేవారందరి కనీస ధర్మం ఈ మొత్తం చిత్రం తీసినందుకు ఖర్చయిన ధనంతో ఈనాడు హిందీ చిత్రాల్లో ఒక్క సెట్టుకూడా వేయలేకపోవచ్చు. ప్రజావినోదం పేరుతో చలన చిత్ర రంగంలో జరుగుతున్న ధనదుర్వ్యయాన్ని క్రియాత్మకంగా విమర్శించి ప్రజాధనం అతిపొదుపుగావాడి ప్రతిభాత్మక చిత్రం తీయవచ్చునని నిరూపించింది నయాసన్సార్ యూనిట్.

ఈచిత్రం ప్రత్యేకతలు ఇవి: యథార్థమైన ఔట్‌డోర్ చిత్రీకరణ తప్ప సెట్స్‌లేవు, పాటలులేవు, నృత్యాలు లేవు, కళ్లు జిగేలుమనే రంగులు లేవు, మనస్సుల్ని పరిపరివిధాల పరుగులెత్తించే ప్రేమ సయ్యాటలు లేవు, గొప్ప కథ కూడా లేదు, అన్నిటినీ మించిన ఒక మానవీయత ప్రతి ప్రేంలోను చూపబడింది. బొంబాయిలో కూడా బెంగాలీ ఫిలిం నిలువలు సృష్టించవచ్చునని ఈ చిత్రం నిరూపించింది. ప్రతి నిర్మాతకూ "శహర్ ఔర్ సప్నా" చక్కని గుణపాఠం.

బొంబాయి నగరంలో నివాస గృహంలేని అనేక మంది "నిర్వాసుల" దీన పరిస్థితుల్ని ఈ చిత్రం హృదయ విదారకంగా చూపించింది. కఠోరంగా విమర్శించింది. బొంబాయిపరిస్థితులపై ఒక డాక్యుమెంటరీవలె చిత్రం ప్రారంభమౌతుంది. ఒక పల్లెటూరి నుండి బొంబాయిచేరిన ఒక యువకుడు తన ఎరుకనున్న వ్యక్తి శిశాణా మారినందువల్ల తనకు శిశాణాలేక మోసగాళ్ళవల్ల కట్టుబట్టలతో మాత్రమే మిగిలి చివరకు ఒక ప్రెయినేజి పైపులో తలదాచుకొని ఆ పైపును అంతకుముందే ఆక్రమించుకున్న ఒక అనాథ యువతి హృదయాన్ని ఆకర్షించి పెండ్లాడి ఆ పైపులోనే కాపురంచేసి మధ్యలో ఒక ఇంటికోసం ప్రయత్నించి గుడిసెల్లో కాపురముండి అవి కూడా తొలగింపబడగా మళ్ళీ పైపులో గడువు దామని వస్తాడు....కాని ఆ దంపతులకు అదికూడా కరువైంది. అప్పటికి దాన్ని భూమిలో పెట్టేశారు... శహర్ కాదు వారికి స్వప్నమే మిగిలింది. ఈ యువతీ యువకుల పాత్రలను సరికొత్త నటీనటులు సురేఖ, దిలీప్ రాజ్‌లు పోషించారు. సురేఖ భావ ప్రకటనలో నటనలో "యాక్టివిటీ" కనిపించలేదుగాని, దిలీప్ రాజ్ అనుభవమున్న నటునివలెనే ఉత్తమంగా నటించారు. కథాగమనంలో యువకునికి చేయూతగా నిలిచి సహాయపడిన నాలుగు పాత్రలున్నాయి: క్రిస్టియన్ సంగీతకర్త (నానాపల్సీకర్), అశ్లెన్డూ తీరనికవి (మనోమోహన్‌కృష్ణ) కార్మికుడుగా ఉపాధి ఇప్పించిన భజరంగ బలీయుడు (డేవిడ్). సినిమా ఎక్స్‌ట్రానటుడు (అన్వర్ హుసేన్) సంభాషణలు పదునుగా నర్మగర్భంగా విమర్శాత్మకంగా దర్శకనిర్మాత అబ్బాస్ వ్రాశారు. "బొంబాయిలోకి స్వాగతం", పుట్‌పాత్‌రాజా, గుడిసెల వాసులపై బుల్‌డోజర్ ప్రయోగం, పరిడీమామ్‌లా మున్నగువాటిలో గల వ్యంగ్యం కథాధనపై ఖరీకి మెరుగులు పెట్టింది. పెళ్లాడిన తర్వాత "పైపు దంపతులు" బొంబాయిలో విహారానికి వెళ్లారు. చిత్ర ప్రారంభంలో చూపిన బొంబాయి నగర విశేషాల వ్యాఖ్యానాన్ని ఆ విహారసమయంలో జొప్పిస్తే చిత్ర ప్రారంభంలో ఉండగల డాక్యుమెంటరీ ఎఫెక్ట్ తగ్గే అవకాశముంది.

ఫిలింవైనాన్స్ కార్పొరేషన్ నిరాదరణకుగురై, ఫిలిం ఎక్స్‌పోర్టు కార్పొరేషన్ ఔదార్యానికి దూరమై, డిస్ట్రిబ్యూటర్ల సహాయ నిరాకరణను రుచిచూసి, ఆదర్శవాద లక్ష్యంతో సహకార కృషితో నిర్మించబడి కొత్త తరహా చిత్రాలు చూపవలసిన అవసరంగల తరుణంలో వచ్చిన ప్రశంసనీయ ప్రయత్నం "శహర్ ఔర్ సప్నా".

హైద్రాబాద్‌లో "వెంచర్ చిత్రం" ప్రారంభం

"అక్కా, అక్కా".

"ఇక్కడున్నానే".

"ఈపత్రికలో ఏముందో చెప్పుకో".

"ఏముంటుంది, కథలూ కాకరకాయలూ".

"ఊఁహు".

"కాకపోతే సినిమా బొమ్మలు".

"ఊఁహు, ఇంకోఛాన్స్, చెప్పుకో చూచా".

"నీ మొహం".

"నా మొహం కాదమ్మ, నీకు చాలా ఇష్టమైన మొహం — కావ మొహం".

ఒక సామాన్యపు కుటుంబానికి చెందిన వెంకటి వసారాపంటిలో ఒక చెల్లెలుకు, ఒక అక్కకు జరిగిన ఈ సంభాషణ బాబూమువీస్ వారి "వెంచర్ చిత్రం" తేనెమనసులులోది. జూన్ 10న తేనెమనసులు షూటింగ్ శ్రీసారథీస్‌లో ప్రారంభమయింది. ఈ సంభాషణ తాలూకు దృశ్యంలో బేబీరోజారాణి, సంధ్యారాణి పాల్గొన్నారు. మధ్యతరగతి కుటుంబపు చిన్న ఇటి గదుల సెట్టింగులపై మరికొన్ని దృశ్యాలు కూడా చిత్రీకరించారు తొలినాడు దర్శకుడు శ్రీఆదుర్తి సుబ్బారావు.

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ కథకు ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాసిన ఈచిత్రంలో ఇద్దరుహీరోలూ ఒకరు చిట్టిబాబు (రామమోహన్) సాహిత్యంలో విశ్వవిద్యాలయమందు ప్రథముడుగావచ్చిన యువకుడుగాను, మరొకరు బసవరాజు (కృష్ణ) మేటి క్రీడాకారుడుగాను నటిస్తున్నారు. షూటింగ్ ప్రారంభం సందర్భముగా చిత్రంలో నటించడానికి నూతనంగా ఎన్నికయిన 12 మంది నటీనటులు, సంగీత దర్శకుడు శ్రీ మహాదేవన్, రచయితలు శ్రీ ఆత్రేయ, శ్రీ ముళ్ళపూడికూడా హాజరయ్యారు. ఈ చిత్రాన్ని త్వరలో తయారుచేసి సెప్టెంబరులో విడుదల చేయాలని నిర్మాత శ్రీసి సు దరంతలపోసున్నారు ఆతరువాతనే బాబూమువీస్ నాల్గో చిత్రం "విశాలనేత్రాలు" ప్రారంభించబడుతుంది.

నాటకానుభవంఉన్న ఈ చిత్రపు నూతన నటీనటులందరూ కూడా ఉత్సాహంతో ఆరితేరిన నటీనటుల వలెనే సెట్స్‌మీద నటిస్తున్నారు. రెండు మూడు రిహార్సల్స్, ఆ తరువాత టేక్-గానే చిత్రం షూటింగ్ వేగంగా సాగిపోగలదని సెట్సుమీద నూతన నటీనటుల అవగాహన కృషిని బట్టి తెలుస్తున్నది.

భారతవైమానిక దళం కృషిని ప్రాతిపదిక కథాసంవిధానముగా చిత్రిస్తూ ఆర్. కె. ఫిలింస్ తయారు చేసిన తొలి టెక్నికలరు ప్రతిష్ఠా చిత్రం 'సంగం'లో ప్రధాన త్రయం- రాజకపూర్' వైజయంతిమాల, రాజేంద్రకుమార్

జంటనగరాలలో త్వరలో విడుదలకానున్న ఎ. వి. ఎం. చిత్రం "పూజాకెపూల్"లో దృశ్యాలు. అశోక్‌కుమార్, మాలాసిన్హా, ధర్మేంద్ర, సంధ్యారాయ్, నిమ్మి నటించారు.

ప్రభుత్వపు తాబేటి నడక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ఉత్సాహంతో యావద్దేశానికి ఆదర్శప్రాయంగా సినిమా పరిశ్రమకు సహాయము అందజేసేందుకు నిర్ణయాలు తీసుకొని ఆరునెలలైంది. కాని ఆ నిర్ణయాలు అమలుకాగల ధోరణులేమీ కనిపిస్తున్నట్లు తోచడంలేదు. వివిధ సహాయ ఋణాలు స్వీకరించడానికి ఎటువంటినియమనిబంధనలుంటాయో వాటిని ప్రభుత్వం ఇంకారూపొందించినట్లుగాలేదు.

ఈ పరిస్థితుల్లో స్థానిక శ్రీసారథీస్ స్టూడియోస్ విస్తరణ పథకమూ అమలుకావడంలేదు, నూతనముగా కలర్ స్టుడియో నిర్మించదలిచిన శ్రీ ఎల్. వి. ప్రసాద్ సంసిద్ధతకూ తగు సాయాత లభించడంలేదు. తమకిచ్చే ఋణాన్ని ఇప్పించాల్సిందిగా శ్రీసారథీస్ వారు దరఖాస్తు పెట్టలేదనీ ఋణం తీసుకోవలసిందిగా ప్రభుత్వం మాత్రం సంబంధనలు తెలుపకుండానే రిమైండర్లు ఇస్తున్నదనీ తెలుస్తున్నది. ఫిలింవైనాన్స్ కార్పొరేషన్ ఋణసహాయమువల్ల ఫిలిం నిర్మాతలకిట్టి అభిప్రాయం ఏర్పడిఉందో అటువంటి అభిప్రాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకమువల్ల ఏర్పడకుండా జాగ్రత్త పడాలి.

విస్తరణ కాలంచరపోయినా శ్రీసారథీస్‌లో ఇప్పటి షెడ్యూళ్ళ ప్రకారము అక్టోబరు వరకు తీరికలేని కార్యక్రమం ఉంటుంది. బాబూమువీస్ తేనెమనసుల షెడ్యూలు ఈ వారాంతానికి ముగుస్తుంది. వెంటనే మరాఠీ చిత్రం సెట్సుకు వెళ్తుంది. జూన్ 20 నుండి సరథీపిక్చర్స్ వారి "గ్రామదేవతలు" షూటింగ్ ఉంది. జులై 1 నుండి అశోక్ మువీస్ వారి "సుమంగళి" షెడ్యూలు సాగుతుంది. పిమ్మట మళ్ళీ బాబూమువీస్ వారి షెడ్యూలు ఉండవచ్చు. నవరంగ్ ఫిలింస్ వారు మునుపు అనుకున్నట్లుగ వచ్చేనెలలో కాక ఆగస్టులో సెట్సుకు వెళ్ళవచ్చునని తెలుస్తున్నది.

హైద్రాబాదులో ఆస్మాన్ మహల్

కొత్త తరహా చిత్రంతీసి రాష్ట్రపతి పతకం పొందిన నయా సన్సార్ యూనిట్ వారు తమ తర్వాతి చిత్రం హైద్రాబాదులో నిర్మించదలుస్తున్నారు. ఈ విషయాన్ని గతవారం విలేఖరుల గోష్ఠిలో నయాసన్సార్ యూనిట్‌కు చెందిన శ్రీ శాంతి మెహతా వెల్లడి చారు. ఔట్‌డోర్ చిత్రీకరణమీదనే ఈ చిత్రం కూడా నిర్మాణమౌతుంది కనుక అందుకు అనువైన స్థలాలను ఎన్నుకొనియే రూట్లు చేసుకోడానికి ఖ్వాజా మహ్మద్ అబ్బాస్ బహుశా వచ్చే వారంలో హైద్రాబాదు రానున్నని తెలుస్తున్నది. హైద్రాబాదులో తీసే "ఆస్మాన్ మహల్" (ఆకాశహర్మ్యం) చిత్రానికి చిత్రీకరింపబడిన ముస్లిం ఘరానా కుటుంబాల జీవితం నూతన తరహా చిత్రంతీసి రాష్ట్రపతి పతకం పొందిన నయా సన్సార్ యూనిట్ వారు తమ తర్వాతి చిత్రం హైద్రాబాదులో నిర్మించదలుస్తున్నారు. ఈ విషయాన్ని గతవారం విలేఖరుల గోష్ఠిలో నయాసన్సార్ యూనిట్‌కు చెందిన శ్రీ శాంతి మెహతా వెల్లడి చారు. ఔట్‌డోర్ చిత్రీకరణమీదనే ఈ చిత్రం కూడా నిర్మాణమౌతుంది కనుక అందుకు అనువైన స్థలాలను ఎన్నుకొనియే రూట్లు చేసుకోడానికి ఖ్వాజా మహ్మద్ అబ్బాస్ బహుశా వచ్చే వారంలో హైద్రాబాదు రానున్నని తెలుస్తున్నది. హైద్రాబాదులో తీసే "ఆస్మాన్ మహల్" (ఆకాశహర్మ్యం) చిత్రానికి చిత్రీకరింపబడిన ముస్లిం ఘరానా కుటుంబాల జీవితం

నవకేతన్ సమర్పించు అద్భుత మల్ల సాహసాల చిత్రం "బాద్ షా"లో ధారాసింగు మరి యిద్దరు మల్లులు.

(8 వ కాలం తరువాయి)

రిబేటు మొత్తంతో వారు నెల చివర రోజులలో కాలక్షేపము చేస్తారు.

జర్మనీలో 1898 ప్రాంతాల పెద్ద వర్తకుల పోటీ నుంచి తట్టుకుని కొనుగోలుదార్లను చిన్న దుకాణాలకి ఆకర్షించడానికోసం, మధ్య తరగతి చిల్లర దుకాణదార్లు అంతాకల్సి యీ కూపన్ల పద్ధతి ప్రవేశపెట్టారు. ఇది మొదట హానోవర్‌లో ప్రవేశపెట్టారు

కథాసంవిధానముగా తయారుచేయబడుతుందట.

దూర్ కి ఆవాజ్

దేవేంద్రగోయెల్ నిర్మిస్తున్న ఈస్టుమన్‌కలర్ చిత్రం "దూర్ కి ఆవాజ్" పూర్తికావస్తున్నది. సయీరాబాను, జయ్‌ముఖర్జీ ఇందులో జంటగా నటిస్తున్నారు. తొలి సారిగా ఈ చిత్రంలో సయీరాబాను గురుపు స్వారి చేస్తున్నది. పండిట్ ముఖరం శర్మ రచనతో తయారవుతున్న ఈ చిత్రంలో ఇంకా ప్రాణ్, మాలిక, టంప్రకాశ్, దుర్గాబాయి, మనోరమ, రాజు, జానీవాకర్ నటిస్తున్నారు.

డా॥ చక్రవర్తిలో భంగ్రా నృత్యం

శ్రీసారథీస్టుడియోస్‌లో ఈ వారం నాలు దినాల షూటింగ్ షెడ్యూలులో ఒక భంగ్రా నృత్యాన్ని దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు చిత్రీకరించడంతో అన్నపూర్ణా పిక్చర్స్ వారి "డా॥ చక్రవర్తి" [చక్రభ్రమణ నవల చిత్రీకరణ] పూర్తయింది. ఈవరకే మిగిలిన చిత్రం సెన్సారింగ్ జరిగింది. ఇక ఈ భంగ్రా నృత్యం [హిరాలాల్ నిర్వహణ] దృశ్యాలు కూడా సెన్సార్‌కు చూపించి ఈ నెలాఖరులోపునే చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాత శ్రీ మధుసూదన రావు భావిస్తున్నారు. హైద్రాబాదులోనే ప్రింట్లు కూడా వేగంగా తయారుచేస్తున్నారు.

అన్నపూరావారి "డా॥చక్రవర్తి" చిత్రంలో కృష్ణకుమారి, జానకి.

జర్మనీ మహిళల కొత్త రకం విక్రయశాల

కొత్తగా నిర్మించిన మెయిన్-టవునస్ పరిసరాలలోనికి నివసించే 100,000 మంది మహిళలకు ఉత్తమ భవిష్యత్తు మే నెల నుంచి ఆరంభమయింది. తీవ్రమయిన వాదోపవాదాల అనంతరం బరోపాలో పెద్దదయిన షాపింగ్ గ్రామాన్ని ఇక్కడ నిర్మించారు. దీనిలో 80 దుకాణాలు, 5 స్టోర్సు, రెండు సూపర్ మార్కెట్లు ఉన్నాయి. వీనికి వచ్చే మొదటి 20 వేల మంది మహిళలకు ఇది "గృహిణుల మెక్కా నగరం" గా వుంటుంది. పెద్ద నగరాలలోకంటే సుఖముగాను, తెలియకుండాను, ఇక్కడ హెచ్చు సొమ్ము ఖర్చు చేయవచ్చునని వారు సులభముగా గ్రహించ గలరు.

700,000 మందితో కూడిన ఫ్రాంకుఫర్టు నగరానికి ఉత్తరంగా, పారిశ్రామిక కేంద్రానికి దూరముగా ఒక షాపింగ్ కేంద్రాన్ని నిర్మించాలన్న అభిప్రాయం అయిదేళ్ళ క్రిందట కలిగింది. కానిదానికి తీవ్రమయిన ప్రతిఘటన వచ్చింది. అయితే ఇంతవరకు 430 లక్షల మార్కులు వ్యయం జరిగిన బృహత్తరమయిన ఈ పథకం అమలుకుగాను స్థలాన్ని ఎన్నిక చేయడములో దీని ప్రతిపాదకులు చాలా తెలివి తేటలు చూపించారని భావించవచ్చు. తద్దినపెచ్చుగా వుండే రెండు ఫెడరల్ రోడ్డులు కలిసే చోట రోజూ 45,000 కార్లు అటూ ఇటూ వెళ్ళే మార్గంలో, చిన్నవీ, పెద్దవీ అయిన అనేక పట్టణాలు చుట్టూ సమీపములో వున్న చోట దీనిని నిర్మించారు.

ఈ షాపింగ్ కేంద్రానికి చుట్టుపట్ల ఆరు కిలో మీటర్ల దూరంలో సుమారు 300,000 మంది నివసిస్తున్నారు. సమీపంలోను, దూరముగాను నివసించే గృహిణులలో దర్యాప్తు చేయగా తమకు కావలసినవన్నీ ఒకేదఫాగా, ఒకేచోట కొనడానికి లభించనప్పుడు, జనరద్దీ, కార్ల రద్దీ వుండి, రోడ్డు మీద ప్రయాణం కష్టమయి, కారు నిలుపుకొనడానికి చోటు లభించడము అనేది కష్టంకాని పరిస్థితులలో సరుకుల విక్రయానికి అవసరమయితే అయిదు నుంచి పది కిలో మీటర్లవరకు ప్రయాణం చేయడానికి తాము సిద్ధంగా వున్నామని చెప్పారు.

మెయిన్ కేంద్రాన్ని నిర్మించే సందర్భంలో మహిళలకుగల ఈ కోర్కెలను కూడా పరిగణనలోనికి తీసుకున్నారు. సోర్సు, పాపులు అన్నీ కార్ల ట్రాఫికువుండని రోడ్డు మీద వరసగా నిర్మించారు. దీని చుట్టూ కార్లునిలపడానికి పార్కింగ్ వలయాలు ఏర్పరచారు. వీనిలో ఒకే దఫా, ఎలాంటిరుసుము చెల్లించకుండా 8,000 కార్లను నిలపవచ్చు. బస్సుల మీద వచ్చే వారికి గాను 14 కిలో మీటర్ల దూరంలో వున్న ఫ్రాంక్‌ఫర్టు నగరానికి బస్సు సర్వీసు విడిగా ఏర్పాటు చేశారు.

పిల్లలతో వచ్చే గృహిణులు కూడా, పిల్లలతో చికాకు లేకుండా ఈ కేంద్రంలో సరుకులు విక్రయించవచ్చు. తల్లులు సరుకులు కొంటూ వుండగా, పిల్లలనుఆడించే శిశువిహార కేంద్రం ఒకటి దీనిలో ఏర్పాటు చేశారు. వీరిని ఈ కేంద్రంలో సుమారు గంటసేపు ఆడించి ఇస్తారు. అంతే కాదు, సరుకులు కొనివచ్చేలోగా మోటారు కారును శుభ్రంగా కడిగి ఇస్తారు. సొమ్ము ఖర్చు కావడము చూచి మూర్ఛపోయే తండ్రులకు వెంటనే తెలివి వచ్చేటట్టు, చేయడానికి ప్రథమ చికిత్సాలయము కూడా ఇక్కడ నెలకొల్పారు.

అంతేకాదు, ఈ కేంద్రానికి సంబంధించిన 330,000 చదరపు మీటర్ల స్థలంలోను, భవనాల నిర్మాణానంతరము మూడవవంతు స్థలాన్ని పచ్చని పార్కు కింద మార్పు చేయడంతో దీని నిర్మాతలకు "పచ్చిక బయలులో ప్రయోగము"అన్న పేరు కూడా వచ్చింది.

నగరానికి అనుబంధముగానే షాపింగ్ కేంద్రాన్ని వుంచాలని వాదించిన, ఇందుకు సంబంధించిన అనుమానాలు వెల్లడించిన పశ్చిమ జర్మనీ నగర నిర్మాతల అనుమానాలను ఈ మెయిన్-టవునస్ పథకం పూర్తిగా తొలగించిందనే భావించవచ్చు. విడిగా షాపింగ్ కేంద్రం నిర్మాణము అనేది ఆదిలో వీరికెంతమాత్రం నచ్చలేదు.

అయినప్పటికీ ఫ్రాంక్‌ఫర్టు నగరములో కేంద్ర కార్యాలయాన్ని కలిగివున్న పెక్కు స్టోర్సు, షాపులవారు, తమకు తామే పోటీదారులమనే భయం లేకుండా మెయిన్-టవునస్ కేంద్రంలోకూడా తమదుకాణాల శాఖలనుఏర్పాటుచేశారు

అంతేకాదు, పశ్చిమ జర్మనీలోని ఇతర నగరాలలో కూడా విడిగా నిర్మించిన షాపింగ్ కేంద్రాలవల్ల, నగరాలలోని పెద్ద దుకాణాల వ్యాపారము పడిపోలేదు సరికదా, కొద్ది మంది వచ్చిన ఫలితంగా హెచ్చు సరుకులు అమ్ముడుపోతున్నట్టు. వ్యాపార కేంద్రాల వికేంద్రీకరణవల్ల లాభం వున్నట్టు అనుభవం మీద తెలుసుకున్నారు.

జర్మన్ గృహిణి-పొదుపు విధానం

ధరలు విపరీతంగా పెరిగిపోతున్న యీ రోజులలో ప్రతి గృహిణి తమకి యింటి ఖర్చుకి యిచ్చిన మొత్తంతో నెలాఖరు వరకూ కుటుంబ అవసరాలు ఎలా తీర్చడమని తటపటలాడిపోతున్నారు. పశ్చిమ జర్మనీలో వనితలు యిటువంటి అవసరాలలోసము అక్కడ లభించే కూపనులు కొనుక్కొంటారు.

పశ్చిమ జర్మనీలో యీకూపన్ల పద్ధతులు గడచిన 66 సంవత్సరాల నుంచీ అమలులో వున్నాయి. ఇవి చాలా ప్రయోజనకారిగా వుండడం చేత ఆ దేశంలో నూటికి 92 మంది గృహిణులు వాటిని కొంటారు. ఈ కూపనులు కొన్నవారికి ఆయా షాపులలో కొంత ముదరా లభిస్తుంది. ఇలా లభించే ముదరా లేక

[5 వ కాలం చూడుడు]

మొదటి ప్రపంచ యుద్ధము తరువాత రూర్ బొగ్గు గనుల ప్రాంతాలలో కూడా యీ కూపన్ల పద్ధతి ప్రవేశపెట్టారు. తర్వాత మ్యూనిచ్‌లో ప్రవేశపెట్టారు. ఈ కూపన్లని పుస్తకాల రూపములో గృహిణులు నెల మొదట కొనుక్కొంటారు. వీటిమీద తిండి సరుకుల దుకాణాలలో నూరింట 90 వరకూ దుకాణాలలో రిబేటు దొరుకుతుంది. ఏ దుకాణాని కాదుకాణం దగ్గరకి వెళ్ళి కూపనులు కొనుక్కోవడము కష్టము గనుక దుకాణదార్లుకలిసి కూపన్ల విక్రయ సహకార సంఘాలుగా ఏర్పడి అమ్మడం మొదలు పెట్టారు. చిల్లర దుకాణాలు ఏవయినా వీటిలో చేరకుండా, తమంత తామే కూడా నిర్వహించుకోవచ్చు. ఏ సరుకుల మీద రిబేటు యివ్వడము అనే విషయం ఆయా ప్రత్యేక దుకాణాలు నిర్ణయించుకోవచ్చుగాని సాధారణముగా అన్ని దుకాణాలు సొగాకు సరుకులు, పాలు, ఆహార పదార్థాల మీద, యీ రిబేటు యిస్తాయి.

1961 లో యిలాంటి సరుకుల కూపనులు 7 కోట్ల 50 లక్షల రూపాయల విలువవి అమ్మకము అయాయి. వీటిని వసూలు చేసిన ఆయా దుకాణాలు కూపన్లబేరుకుల దగ్గర కెళ్ళి తను సొమ్ము వసూలు చేసుకుంటాయి. ఈ కూపన్ల మీద వచ్చే ముదరా సొమ్మును గృహిణులు నెలాఖరున తమ అదనపు ఖర్చుకి వినియోగిస్తారు.

ఇంటి నౌకర్ల శిక్షణ పాఠశాలు

ఇంట్లో పనికి పెట్టుకున్న మనుష్యులకు పని సరిగా చేతకాక వారి ప్రవర్తన బాగుండక, చాలా మంది గృహిణులు బాధపడుతూ వుంటారు. పని వారికి శిక్షణలు యిచ్చే పాఠశాల వుంటే ఎంత బాగుండునని తరచు అనుకుంటాం. అలాంటి పాఠశాల ఒకటి పశ్చిమ జర్మనీలోవుంది మ్యూనిచ్ నగరములో బట్లర్లకి, గృహసేవకులకి శిక్షణ యివ్వడానికి హాన్స్‌కీడెల్ ఒక పాఠశాల ఏర్పాటు చేశాడు. అతడు డి పెర్ ఫెక్టు బట్లరు అను పేరిట ఒక పుస్తకము వ్రాశాడు. అతని మరణానంతరం అతని భార్య అన్నా కీడెల్ యీ పాఠశాల నిర్వహిస్తోంది.

ఆమె తన పాఠశాలలో సత్ప్రవర్తనకి ప్రధాన స్థానం యిస్తుంది. జర్మనీలో గృహసేవకునికీ, బట్లరుకీ జీతాలు బాగా ఎక్కువ అయినా యువకులు ఎక్కువగా ఆ వృత్తులకి రావడం తగ్గుతోంది.

నేడు ఆ పాఠశాలలో నేర్చుకునేవారు, చాలామంది హోటల్ యజమానుల కొడుకులు కూతుళ్ళు వీరు నాలుగు నెలలపాటు అక్కడ

[6 వ పేజీ చూడుడు]

"త్రైపేకపుం" చిత్రంలో నాజ్, విశ్వజిత్.



హైదరాబాద్-ఎ

శనివారం జూన్ 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 తెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, 7-45 ముజహద్-అల్-అన్సారీ గేయాలు, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 బ. భువనేశ్వరి, 1-30 నిహారిక: వాద్యచిత్రం, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వలె, 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 హాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నవరస, 7-00 తె-వా, 7-15 శ్రోతల యోగక్షేమ సుధార్ ప్రసంగం (హిందీ) వి వి, నరసింహారావు [ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి]. 7-25 లోకల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 చిత్రసీమ 7-45 నైట్ వాచ్‌మన్ నాటిక రచన: వి. రామారావు [ఉర్దూ], 8-00 ప్రసంగం. 8-10 హైదరాబాద్ వలె, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 ఈ మాసపు పాట: వి. శ్రీనాథ్, 8-50 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము కేరళ ప్రాంత సంగీతం (ఢిల్లీ నుండి రిలే). 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 తె. విజయలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 తె. విజయలక్ష్మి, 8-30 హైదరాబాద్ ఎ వలె. 9-15 ఆంగ్లములో, 9-25 విరామసంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 ప్రసారసమాప్తి.

హెచ్చరిక

కిర్లోస్కర్ యింజన్లు ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకీ హెచ్చుగుచున్నది. రైతులు వారి సొంత బాధ్యతల మీద ముందుగా ఆర్డర్లు ఈయవలసినదిగా కోరుచున్నాము.

మోసపు బుద్ధిగల వర్తకులు నకిలీ యింజన్లను మంచి యింజన్లుగా చలామణి చేయుచున్నారు. అట్టి మోసముల పాలు గాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను తికట్టర్డు డీలర్ల వద్దనే కొనవలసినదిగా హెచ్చరించుచున్నాము.

తెలంగాణాకు- సోల్ డిస్ట్రిబ్యూటర్లు

గుంటి అండ్ కంపెనీ

ప్రైవేట్ లిమిటెడ్

సికింద్రాబాదు,

రాజాబహద్దుర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల

హైదరాబాద్, జూన్ 11

రాజాబహద్దుర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల అధ్యాపకబృందం మరియు విద్యార్థులు నెహ్రూ మృతికై సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ కళాశాల ప్రిన్సిపాల్ మిస్ జి. పి. ఇందిర శ్రీ నెహ్రూ జీవితవిశేషాలను తెలిపారు. ప్రపంచ శాంతిమరియు మానవ సముద్ధరణకై కృషిచేసినట్టి అనుపమమైనదని వివరించారు.

ఈ మహిళా కళాశాలకు 1954 జనవరి మూడవ తేదీన పండిత జవహర్ లాల్ నెహ్రూయే శంకుస్థాపనచేశారు.

విద్యార్థులు అధ్యాపకులు నెహ్రూ ఆత్మశాంతికై రెండు నిముషాలు ప్రార్థన జరిపారు.

శ్రీయశ్వంతసిన్హా

హైదరాబాద్, జూన్ 11

యోగఆసన రత్న యశ్వంతసిన్హా 88 వ సంవత్సరములో, 7 మాట్లు హిమాలాయ పదయాత్ర 200 మైళ్ళు జయప్రదముగా జరిపిరి. ఈ మాసు 11750 అడుగుల ఎత్తునవున్న కెదారేశ్వరుని దర్శించిరి.

జాతినేత నెహ్రూకు వెంకటావు మాధ్యమిక పాఠశాల శ్రద్ధాంజలి

హైదరాబాద్, జూన్ 11

వెంకటరావు స్మారక పాఠశాలా యుపాధ్యాయవర్గము స్వర్గీయ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సంతాపసభ సర్పాటుచేసి శ్రద్ధాంజలి ఘటించినది. ఆయన ఆత్మశాంతికి ప్రార్థనల జరిపినది. శ్రీమతి ఇందిరా గాంధీకి, ఆమెకుమారులకు సంతాపమును తెలియజేసుకున్నారు.

స్వర్గీయ చాచా నెహ్రూ దేశమునకై చేసిన త్యాగము, వారికి బాలలపై గల యవ్యాజప్రేమను గురించి విద్యార్థులకు బోధింపబడినది.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా, 7-15 ప్రసారవిశేషాలు, 7-20 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందం, 8-00 అం-వా, 8-15 ప్రాంజలి. 8-30 ఎస్. వి. పార్థసారథి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1-00 తె. తెలుగు: దిల్లీబా, 1-30 వార్తలు వాఖ్యలు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 అంతర్జాతీయ సహజీవనము ప్రసంగం బి. లవణం, 7-40 ఈ వారం పాట, 7-45 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-00 కల్పలత కోతలుకోరినపాటలు 8-30 ఢిల్లీ నుండి రిలే. 8-45 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 పల్లెపాట. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము కేరళ ప్రాంత సంగీతం (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై

వివిధ భారతి (రిలే

కడప

266.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

దివాన్ దేవిడివద్ద 14-6-64 ఆదివారం ఉ॥ 10 గం.

వేలం అమ్మకం

పడగొట్టబడిన ఫ్లాలాదర్ ప్యాలెస్ వస్తువులు, రంగూన్ టేక్‌వుడ్ రూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, బరన్ బీమ్స్, గర్డర్లు సైజులు 24'×15"×5"; 18'×9"×5"; 22'×5"×2½"; 26'×6"×8" 15'; 12'×6"×8"; 10'×4"×2" కరుగేటెడ్ ఐరన్ షీట్స్ పాలిష్డు పాకార్ డాళ్లు మరియు యితర అనేక రకముల వస్తువులు, ఫర్నీచర్, బ్రాకెట్, డ్యూరీలు, సైకిళ్ళు, పంకాలు, కుట్టుమిషన్, టైప్‌రైటర్ ఉపయోగించిన ఫర్నీచర్ గృహోపకరణ వస్తువులు.

జూన్ 18 శనివారము తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

ఫోన్: 44111

సారథిలేని వనపర్తి రాజకీయరథం

(మా ప్రత్యేక విలేఖరి)

వనపర్తి, జూన్ 11

వనపర్తి జిల్లాకు ప్రాంతంలో గ్రామ పంచాయతీ కమిటీల యెన్నికలు ఈ నెల 6వ తేదీతో ప్రశాంతముగా ముగిశాయి.

సమితి కో ఆప్షన్ మరియు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఈ నెల మూడవ వారములో జరుగనున్నందున శాలూకా స్థాయి రాజకీయ వాతావరణములో చంచలనం బయలుదేరింది. శాలూకా లేక జిల్లాకు స్థాయి రాజకీయాలు సారథిలేని రథముగా తయారయ్యాయనుటలో సందేహము లేదు.

సమితి అధ్యక్షతకు తీవ్ర ప్రయత్నాలు సేయుచున్నవారిలో శ్రీయుతులు యం. జగన్నాథరెడ్డి, యం. జయరాములు ముఖ్యులు. వీరిద్దరూ లేకుండా మూడవ వ్యక్తి వస్తే బాగుంటుందను సర్పంచుల సంఖ్య అధికంగా ఉంది. మొత్తము 68 మంది సర్పంచులు యీజిల్లాలో నున్నారు. వీరిలో దాదాపు 18 మంది శ్రీ వి. రామచంద్రారెడ్డి వర్గానికి చెందినవారు. మిగతా 50 మందిలో శ్రీయుతులు జగన్నాథరెడ్డి, జయరాములు సమాన బలము కలిగి ఉన్నారు. వీరు యెవరు నెగ్గాలన్నా శ్రీ రామచంద్రారెడ్డి సహకారము చాలా అవసరమని అభ్యర్థులు స్వయముగా భావిస్తున్నారు.

తుది తుణములో కుల, వర్గ విభేదాలను సృష్టించి రాజకీయ వాతావరణాన్ని కలుషితము చేస్తున్నట్లు వినవచ్చుచున్నది. ఇటువంటి వాతావరణాలను సృష్టించి మేలు పొందగోరు వారికి ఓటర్లు స్వయముగా గుణపాఠము నేర్పగలరనుటలో సందేహము లేదు.

ఈ పరిస్థితులను బట్టిచూస్తే పైఇద్దరు అభ్యర్థులు రంగమునుండి నిష్క్రమించుట శాలూకా క్షేమానికి శుభకరం కాగలదు. శ్రీ రాజారామేశ్వరరావు యం. పి. జోక్యము కలుగ జేసుకుని అస్తవ్యస్తముగా నున్న రాజకీయాలను ఒక కొలికిలోకి తేవాలని పలువురు భావిస్తున్నారు.

చివరిదశ ఎన్నికలు

వనపర్తి జిల్లాకు ప్రాంతములో యీ నెల 6న చివరిదశ యెన్నికలు పూర్తయాయి. దిగువ వారు నెగ్గారు: సిబ్బేరు మహమ్మద్ మూసా సర్పంచ్, మాసమ్మ ఉపసర్పంచ్. రాజానగరం తె. వారాయణరెడ్డి సర్పంచ్, బాలారెడ్డి ఉపసర్పంచ్, అయ్యవారిపల్లి: బీసిరెడ్డి సర్పంచ్, రామ్ రెడ్డి ఉపసర్పంచ్, అప్పరాల జేగారెడ్డి సర్పంచ్, గుండన్న ఉపసర్పంచ్, మానాజిపేట కురుమయ్య సర్పంచ్, అంజన్న ఉపసర్పంచ్ మదిగట్ల: పుల్లారెడ్డి సర్పంచ్, మన్యంరెడ్డి ఉపసర్పంచ్, జంగమాయపల్లి కృష్ణయ్యగౌడ్ సర్పంచ్, గోపాల్ రెడ్డి ఉపసర్పంచ్, రాచాల: నారాయణ సర్పంచ్, శివరాములు ఉపసర్పంచ్.

సజ్జపంటకు తెగులు

గద్వాల, జూన్ 11

గద్వాల శాలూకాలోని పాతపాలెం దదితర గ్రామాలలో ముంగారి సజ్జపంట 4, 5 సంవత్సరాలనుంచి కంకులు కోతకు రాకముందే కంకులకు తెల్లపాకంవలె ప్రారంభించి దట్టు పొడుగునా దిగజారుతుంది. ఒక వేళ అట్టి సజ్జలు తిండికి ఉపయోగించినా కడుపులో మంటమరియు వమనము అయి చాలా బాధపడుచున్నాము. ఈ విషయంలో యీసంవత్సరముఅయినా శాలూకా వ్యవసాయశాఖాధికారులు మరియు సమితి జిల్లాకువారు ముందుముందుగా తగుచర్యలు తీసుకుని దీని నివారణగురించి తగినవివరాలను మందులను గ్రామప్రజలకు అందజేయవలెను.

హైదరాబాదు యువకునికి బహుమతి

వాయిస్ ఆఫ్ అమెరికా వ్యాస రచన పోటీలో

మద్రాసు, జూన్ 11

ఇటీవల వాయిస్ ఆఫ్ అమెరికా నిర్వహించిన పోటీలో బహుమానాలు పొందిన అయిదుగురిలో శ్రీ టి. రఘురాజ్ (2-1-274 నల్లకుంట, హైదరాబాదు), శ్రీ సి కె. కోషి, (కృష్ణ, 754 కాడియర్ వెస్టు ట్రివేండ్రమ్) ఉన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఇంగ్లీషులో రోజూ ఉదయంపూట ప్రసారచేసే "బ్రేక్‌ఫాస్టు షో" కార్యక్రమం వినే శ్రోతలకు "నాకు నచ్చిన అమెరికన్ సంగీతం" అనే అంశంమీదవ్యాసరచనపోటీ జరుపబడింది ఈ వ్యాసాలను కొంతమంది అమెరికన్ సంగీత నిపుణులు పరిశీలించి బహుమానాలకు అర్హమైన వాటిని ఎన్నికచేశారు.

వీరికి ఆధునిక పెద్దనైజు పాటల గ్రామఫోన్ రికార్డులు సెట్టుబహుమతిగా ఇస్తారు.

శ్రీ నెహ్రూకు చందాయంపేట ప్రజల శ్రద్ధాంజలి

హైదరాబాద్, జూన్ 11

8-6-64వ తేదీన మౌ॥ చందాయంపేట శాలూకా మెదకు పురవాసులందరు శ్రీ గోపాలరెడ్డి సర్పంచుగారి అధ్యక్షతన సుమారు ప్రొద్దున 9 నుండి 2 గంటలవరకు ఊరేగింపుతీసి గ్రామమంతయు వాడవాడలా తిరిగి శ్రీ నెహ్రూగారి చిత్రపటముతో భజనలు జరిపిరి. తదుపరి శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపి శ్రీ నెహ్రూగారి జీవితాశయముల వివరించిరి. శ్రీ రామకృష్ణశర్మగారు మరియు పలువురు ప్రసంగించిరి. శ్రీ నెహ్రూ ఆత్మశాంతికయి అందరు 8 నిమిషాలపాటు మౌనప్రార్థన జరిపిరి.

రిఫాయాం హైస్కూలు

జాతినేత జవహర్లాల్ మృతిపట్ల సంతాపాన్ని తెలియజేయడానికిగాను హారీబవులీలోని రిఫాయె-ఆం ఉన్నత పాఠశాల అధ్యాపకబృందం, విద్యార్థులు సమావేశమయ్యారు. సైన్సు టీచరు శ్రీ వి. రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యమ్ వెంకటేశ్వరరావు, టి నరహరిరావు, డి.యమ్. శేఖరరావు, ప్రకాశ్ వర్మ ఈ సందర్భంలో ప్రసంగించారు. సంతాపతీర్మానం ఆమోదించబడింది.

దొంతిగ్రామం

8-6-64వ తేదీన దొంతిగ్రామము జిల్లా మెదకు శాలూకా నర్సాపురం పురవాసులందరు శ్రీ సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఉదయం 8 నుండి 2 గంటల వరకు ఊరేగింపులతో గ్రామమంతయు తిరిగి శ్రీ నెహ్రూగారిని భజనలతో స్మరించిరి తదుపరి శ్రీ సురేందర్ రెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపి శ్రీ నెహ్రూగారి జీవితాశయముల గూర్చి పలువురు ప్రసంగించిరి.

కీ. శే. నెహ్రూకు శ్రద్ధాంజలి

ముస్తయిద్ పూరా ఉన్నత పాఠశాల

హైదరాబాద్, జూన్ 11

10-6-64 వ తేదీ ఉదయము 11 గంటలకు ప్రభుత్వోన్నత పాఠశాల ముస్తయిదుపూరయందు స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సంతాప సభ జరిగినది. అందు ఈ క్రింది విధముగ తీర్మానము ఆమోదింపబడినది:

"దేశమే తానుగా జీవించి ప్రపంచ శాంతికి మార్గదర్శి అయిన మన ప్రియతమనాయకుడు పండిత్ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూజీ ఆకస్మికముగ పరమపదించినందున శోకసంతప్తమైన ప్రజానీకమునకు ప్రభుత్వోన్నత పాఠశాలము స్తయిద్ పుర ఉపాధ్యాయులు విద్యార్థులు హృదయపూర్వక సంతాపమును తెలుపుచున్నారు.

లారీ ఢీకొని రెండెడ్ల దుర్మరణం

షాదీనగర్, జూన్ 11

ఇచటికి 8 మైళ్ళ దూరములోగల గంపలచెరువువద్ద లారీ ఢీకొని బండి నాశనమైంది. రెండెడ్లు మరణించాయి. బండికి శీఘ్రంగా గాయాలు తగిలాయి. అతనిని ఆస్పత్రిలో చేర్చారు.

ఇచ్చటినుండి 6-6-64 రోజున ఉదయము గం.8 లకు రైలుబండి ప్రత్యేక బోగితో కీర్తిశేషులైన శ్రీ నెహ్రూగారి అస్థులు మరియు చితాభస్మ కలశమును రైల్వే స్టేషన్ లో దాదాపు 4 వందల ప్రజలు దర్శించి శ్రద్ధాంజలి సమర్పించి చాచా నెహ్రూ అమర్ హో అని నినాదములు చేసిరి

డాక్టర్ భగవంతం ఉపన్యాసాలు

హైదరాబాదు, జూన్ 11

కేంద్రరక్షణ మంత్రాంగ శాస్త్రీయ సలహాదారు రక్షణ పరిశోధన అభివృద్ధి వ్యవహారాల డైరెక్టరు జనరల్ డాక్టరు ఎస్. భగవంతం ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ ఏర్పాటు చేసిన ప్రిన్స్ మొకర్రంజా ఉపన్యాసాలలో తొలి ఉపన్యాసాన్ని ఈ నెల 12, 13 తేదీలందు ఉస్మానియావిశ్వవిద్యాలయంలో చేసారు.

భారత దేశం లేక విదేశాలనుండి ప్రముఖ సైంటిస్టుల ఆహ్వానించి ప్రతి ఏటా ఉపన్యాసాల ఏర్పాటు చేయడానికి భారత భూభౌతికసంఘానికి ఒకరు విరాళమిచ్చారు. ఈ ఉపన్యాసాలు శాస్త్రవిజ్ఞానాన్ని బహుళ ప్రచారంలోకి తేవడానికి ఏర్పరచబడినవి అహమ్మదాబాదు ఫిజికల్ రీసర్చి లేబరేటరీ డైరెక్టరు డాక్టరు కె. ఆర్. రామనాథన్ ఈ ఉపన్యాసాలకు అధ్యక్షత వహిస్తారు.

లేఖావళి

ఆర్. టి. సి. బస్సుల అధోగతి

అర్యా!

వనపర్తి బస్సుడిపో పరిస్థితి నానాటికి దిగజారిపోవుచున్నది. సమయానుకూలముగా బస్సులు బయలు దేరనందున కూడలి స్థలాల్లో రైలు కనెక్షనులు, బస్సు కనెక్షనులు తప్పి ప్రయాణీకులు గంటలతరబడి పడియుండాల్సి వచ్చుచున్నది.

స్థానిక డిపోవారికి యెంత చెప్పినా బస్సులు లేవని ఉన్న బస్సులు గూడ హీన స్థితిలో నున్నవని తప్పుకుంటున్నారు. సిటీ బస్సు డిపో బస్సులు, మహబూబ్ నగర బస్సులు కూడ వేళకు నడుచుటలేదు.

ఆర్.టి.సి. బస్సులకన్నా అబ్దుల్ ఖాదరు బస్సులు నూరు రెట్లు నయమను సామెత ఇచట ప్రబలింది. ఇంతటి అప్రతిష్ఠ పాలౌచున్న ఆర్. టి. సి. సంస్థను జాతీయము చేసిన దెందుకో అర్థము కావడములేదు. ప్రస్తుతము నడపుచున్న బస్సులే ఇంత అధ్వాన్నముగా ఉంటే నూతన రూట్లను చేతడతామను ఆర్. టి. సి. సంస్థ ఎంతటి సమర్థవంతమైందో ఎవరికీ అర్థం కాదు. నూతన రూట్లవాలో చించుటకు ముందు ఉన్న రూట్లను చక్కబరచుటకు ఆర్. టి. సి. అధికారులు యత్నించుట యెంతైనా అవసరము.

ఇట్లు

వనపర్తి మే 10 కృష్ణయ్య

రాజేంద్రనగరు జిల్లాకులో ఉపాధ్యాయుల ఇక్కట్లు

అర్యా!

రాజేంద్రనగరు జిల్లాకులో ఉపాధ్యాయుల పరిస్థితి చాల అధ్వాన్నముగా నున్నది. రెండు సంవత్సరముల నుండి ఇంక్రిమెంట్లు పెండింగులో నున్నవి. సర్వీసు, పుస్తకములు ఎత్తెస్తు కావటములేదు డి. ఇ. ఓ. గారికి పంపవలసిన బాగితములు సకాలములో పంపుటలేదు. ఐదారు నెలలనుండి జీతములు మొదటి రెండు తారీఖులలో ఇచ్చుటలేదు. ప్రతి నెల 10, 12, 13 వ తారీఖుల వరకు జీతముల బట్వాడ పెరుగుచున్నది. ఈ నెల (10వ తారీఖు) ఇంతవరకు చెక్కులు ఇవ్వలేదు, ఎవరైన పోయి ఇంక్రిమెంట్లు వగైరాల విషయమై అడుగగా "అవే శాంక్షనవుతాయి పోండి" అని సమాధానము చెప్పుచున్నారు. జిల్లాకులో ఎవరికీ ఉపాధ్యాయులకు జీతములు ఇవ్వవలయునను దృష్టిగాని తదితర పనులు అనగా ఇంక్రిమెంట్లువగైరా శాంక్షను చేయవలయునను దృష్టిగాని ఉన్నట్లు కనుపడదు. పోయిన సంవత్సరము పండుగ అడ్వాన్సులు ఇవ్వలేదు. ఈ సంవత్సరము ఇచ్చేదరను ఆశలేదు. ఎవరైన జిల్లాకాఫీసునకు పోయి వారి బకాయిలను గురించి అడిగిన సమాధానముగూడ సరిగా రాదు. కనుక ఉద్యోగులు ఉపాధ్యాయులపట్ల సానుభూతితో ప్రవర్తించి పనులు బకాయి లేకుండా చేయగలందులకు కోరుచున్నాను.

సికింద్రాబాద్ ఇట్లు

10-6-64 ఒక సానుభూతి పరుడు

బేకరి యజమానుల సంఘం

హైదరాబాద్, జూన్ 11

హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోని బేకరి యజమానుల తొలి సమావేశం జరిగి వీరి ప్రయోజనాల రక్షణకై ఒకసంఘం ఏర్పరచబడింది. ఈ సంఘానికి హసన్ గుల్జార్ అధ్యక్షునిగా ఎన్నికయినారు. మిగతా కార్యవర్గ సభ్యుల పేర్లివి: ఉపాధ్యక్షులు హాజీమహ్మద్ ఇస్మాయిల్ (నగీనా బేకరి) కార్యదర్శి సభారామ్ అర్య [మాడరన్ బేకరి] సహాయ కార్యదర్శి ఎం.ఎ.గఫూరు [న్యూ గోల్డన్ బేకరి] కోశాధికారి మహమ్మదు హుసేన్ దాస్తి [రాయల్ బేకరి] మరో ఐదుగురు సభ్యులు గూడా ఎన్నికయినారు.

షేక బుద్దుల్లా శ్రీనగర్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 11

షేకుఅబ్దుల్లా నేడు విమానంలో శ్రీనగరుకు వెళ్ళిపోయారు. భారత రాజధానిలో ఉన్న కాలంలో వీరు ఉపాధ్యక్షులు ప్రధాని మరియు ఇతర క్యాబినెట్ మంత్రులను కలసి సంప్రదించారు.

గంగానదిలో నెహ్రూ అస్థికల నిమజ్జనం

వారణాసి, జూన్ 11

గంగా నదిలోని చారిత్రాత్మకమైన హరిశ్చంద్ర ఘట్టంలో కలుపడానికి నేటి ఉదయం లక్నోనుండి నెహ్రూ అస్థికలు తేబడినవి నెహ్రూ చితాభస్మ పాత్రను యు.పి. ఆర్థికమంత్రి కమలాపతిత్రిపాఠి తెచ్చారు.

కీలక పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధాన్యం

స్వామినాథన్ కమిటీ సిఫారసులు

న్యూఢిల్లీ, జూన్ 11

స్వామినాథన్ కమిటీ చేసిన సిఫారసులను భారత ప్రభుత్వం అంగీకరించింది.

స్వామినాథన్ కమిటీ దిగుమతుల తగ్గించి ఎగుమతుల హెచ్చించే కీలక పరిశ్రమలకు ప్రత్యేక విధానాన్ని అనుసరించాలని ప్రధానమైన సూచనను చేసింది. కీలక పరిశ్రమలకు విదేశీ సహాయాన్ని సంపాదించడానికిగూడా ఈకమిటీ కొన్ని సూచనల చేసింది. కీలక పరిశ్రమలిస్టులో చేర్చబడే పరిశ్రమలకు వాని అవసరాల పూర్తికై ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని గూడా స్వామినాథన్ కమిటీ సూచించింది.

స్వామినాథన్ కమిటీ గత సెప్టెంబరులో ఏర్పరచబడింది. పరిశ్రమల స్థాపనలోగల ఆలస్యాల నిర్మూలనకు ఇది సూచనలుచేసింది.

పాకిస్తాను జాతీయ శాసనసభ

రద్దు చేయబడదన్న అధ్యక్షుని హామీ నిరాకరణ

రావల్పిండి, జూన్ 11

1965 జూన్ 8వ తేదీ తర్వాత పాకిస్తాన్ ప్రస్తుత జాతీయ శాసనసభ రద్దు చేయబడదని ప్రభుత్వము నోటిమాటతో ఇచ్చిన హామీని అంగీకరించడానికి ప్రతిపక్షాలు అంగీకరించలేదు. పాకిస్తాన్ రాజ్యాంగములోకి యీ హామీని చేర్చాలని ప్రతిపక్షాలవారు పట్టుబట్టారు.

జాతీయ శాసనసభను ఒకతడవ అధ్యక్షులు రద్దుచేస్తే శాసనసభ రద్దుతోపాటు అధ్యక్షులుగూడా తన పదవిని కోల్పోతాడని కొత్త అధ్యక్షులు ఎన్నిక కావలసి ఉంటుందన్న సవరణను రాజ్యాంగపు 28వ ఆర్టికల్‌కు సభ ఆమోదించింది.

పాకిస్తాన్ రెండవ అంతర్జాతీయ విమానాశ్రయం

కరాచి, జూన్ 11

అమెరికానుండి ఆర్థిక సహాయాన్ని పొందకుండానే దక్కాలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మింపపాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించినది, పాకిస్తాన్ తొలి అంతర్జాతీయ విమానాశ్రయం కరాచిలో ఉన్నది.

1964-65 ప్రత్తి కనిష్ఠ-గరిష్ఠ ధరలు

న్యూఢిల్లీ, జూన్ 11

1964-65 సీజన్‌కై ప్రత్తి కనిష్ఠ మరియు గరిష్ఠ ధరలను ఇదేస్థాయిలో ఉంచడానికి భారత ప్రభుత్వము నిర్ణయించినది. కొన్ని రకాల ప్రత్తికి దాని నాణ్యతనుబట్టి కనిష్ఠ-గరిష్ఠ ధరలలో కొంతమార్పు చేయడానికి అవకాశము ఉన్నది.

తుంబా స్థావరంనుండి రాకెట్ల ప్రయోగం

త్రివేండ్రమ్, జూన్ 11

త్రివేండ్రమ్ సమీపములోగల తుంబా స్థావరమునుండి రెండు రాకెటులు ప్రయోగించబడినవి. ఇందులో మొదటిది ఉదయం, రెండవది మధ్యాహ్నము ప్రయోగించబడింది యీ రాకెటులు ఆకాశములో 19400 అడుగుల ఎత్తువరకు ఎగురుతాయి.

శ్రీ లాల్ బహద్దురుకు చౌ ఎన్ లే అభినందనలు

న్యూఢిల్లీ, జూన్ 11

భారత ప్రధానిగా అధికారాన్ని స్వీకరించిన శ్రీ లాల్ బహద్దురు శాస్త్రికి చైనా ప్రధాని చౌ ఎన్ లే అభినందన సందేశాన్ని పంపారు.

శాంతియుత సహజీవనపు ఐదు సూత్రాల ప్రాతిపదికపై రెండు దేశాల సంబంధాలు అభివృద్ధి చెందాలని చౌ ఎన్ లే ఈ సందేశములో కాంక్షించారు.

నెహ్రూ ఉపయోగించిన వస్తు సంచయం

అలహాబాదు మ్యూజియంలో భద్రపరచాలని అభ్యర్థన

అలహాబాదు, జూన్ 11

అలహాబాద్‌కు నెహ్రూ చితాభస్మాన్ని తీసుకొనివచ్చిన పాత్రి నెహ్రూ ఉపయోగించుకొనే వస్తువులను అలహాబాద్ మ్యూజియములో ఉంచవలెనని అలహాబాద్ మేయరు బైజ్‌నాథ్‌కపూర్ సూచించారు-

ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రికి అలహాబాదు మేయరు వ్రాసిన లేఖలో నెహ్రూ స్వంతవస్తువులు చితాభస్మ పాత్రి నెహ్రూ పాదరక్షలు మ్యూజియంలో భద్రపరచాలని కోరారు.

డబ్బింగ్ అయి 2 వ వారం

ఎ. వి. ఎమ్స్: వదిన

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, పండరీబాయ్, కన్నాంబ.

సంగంలో పండిత నెహ్రూ అస్థి నిమజ్జనం జరుపుచున్న వార్తా చిత్రం చూపించబడుచున్నది

ప్రభాత్- ఉ॥ 11-0

రహత్- ఉ॥ 10-30

SKYADS.

3 వ సంయుక్త వారం

సర్గమ్ చిత్రాస్:

రుస్తుమే రోమ్

తా: దారాసింగ్, విజయచౌదరి, ఆజాద్, సన్ ఆఫ్ కాంగ్.

ప్యాలెస్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—డిలక్స్ ఫిలిమ్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!



అశోక్- హైదరాబాద్

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

15 వ సంయుక్త వారం

పౌరాణిక విలువలతో భక్తిరసాన్ని చిప్పిలజేయగల అత్యద్భుత వినోదజానపదగాథ

విఠల్ ప్రొడక్షన్స్:

నవగ్రహ పూజా మహిమ

నిర్మాత, దర్శకత్వం: బి. విఠలాచార్య

తా: కాంతారావు, వాసంతి, రాజనాల, గీతాంజలి.

అమర్- చిక్కడపల్లి

ఆటలు: 2-30, 6-00, 9-30

8 వ వారం!

తీరందాజ్- కరీంనగర్

2 వ వారం!

హనుమాన్ టాకీస్- రాయ్‌చూర్

వెంకటలక్ష్మి- ఖమ్మంమెట్టు

భాస్కర్ పిక్చర్ ప్యాలెస్ నల్లగొండ

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

40 వ సంయుక్త వారం!

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

4 వ సంయుక్త వారం!

ఈ చిత్రాన్ని విజయవంతంచేయుచున్న ప్రతివారికి మా అభినందనలు

కె. ఎ. అబ్బాస్ ది టైమ్స్ (లండన్)

షెహర్ ఔర్ సప్నా

దిలషాద్ హైదరాబాద్

అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 9-30.

కళానికేతన్
విద్యానగర్, హైదరాబాద్-7

ఇంగ్లీషు మీడియం కె. జి. ప్రయిమరీ క్లాసులు ప్రారంభించబడినవి. ప్రవేశములు బాగుగా జరుగుచున్నవి. ఆలస్యం చేయవద్దు. మీ పిల్లలను తక్షణం చేర్చండి. ప్రతి పిల్లవానికి ప్రత్యేక శిక్షణ బాగా అనుభవము పొందిన ఉపాధ్యాయినులచే యిప్పించబడును.

కావలెను

కె. జి. ప్రయిమరీ క్లాసులు- ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు ముగ్గురు ఆంగ్లో ఇండియన్ అనుభవముగల ఉపాధ్యాయినులు తక్షణం కావలెను. ఉపాధ్యాయినులుగా తక్షణం చేరుటకు వీలున్నవారు మాత్రమే పై ఉద్యోగములకు మాతో సంప్రదించవలెను.

నేడే సా॥ 3-00 కు గొప్ప విడుదల
ఉషా ఫిల్మ్స్ సమర్పించు రమణీ పిక్చర్సువారి:

దొంగనోట్లు

కా: వి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, అశోకన్.

రచన: అనిశెట్టి | సంగీతం: పెండ్యాల శ్రీనివాస్ | దర్శకత్వం: కె. శంకర్

రీగల్ హైదరాబాద్ | రాహత్ ముషీరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30.

— ఉషా ఫిల్మ్స్ విడుదల

8వ సంయుక్తవారం!
మీకు, మీ కుటుంబములకు అత్యంతవినోదాన్నిచ్చే అపూర్వమైన చిత్రం! అందమైన నాగార్జునసాగర్ దృశ్యాలు, భావ్యమైన పెండ్యాలసంగీతం ప్రతిభావంతమైన చాణక్య దర్శకత్వం, ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం, నేత్రపర్వంగా చూచి ఆనందించండి.



సాగర్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

అలంకార్‌లో ప్రధాని నెహ్రూ అంత్యక్రియల వార్తా చిత్రం చూపబడుచున్నది.

— వాడి విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd Golkonda PrintingPress Hyderabad A.P.

మహిళాలోకం
(4వ పేజీ తరువాయి)

శిక్షణపొంది తమ హోటళ్లకి వచ్చే వారిని సంతుష్టి పర్చడానికి, కొత్త వారిని ఆకర్షించడానికి కావల్సిన విషయాలు నేర్చుకుంటారు.

ఇంకా కొద్ది మంది బట్లరు ఉద్యోగాలకి గృహసేవకుల ఉద్యోగానికి శిక్షణ పొందుతున్నారు. వీరికక్కడ శిక్షణ పూర్తి అయిన తర్వాత వారిని యూరప్‌లోని పెద్ద హోటళ్ళలో బట్లర్లుగా ఆమె సిఫార్సు చేస్తుంది. ముఖ్యముగా ఒకటి రెండు విదేశ భాషలు వచ్చినట్లయితే అట్టి వారికి మంచి అవకాశాలున్నాయి. కాగా యిలా సిఫార్సుచేసే వారికి సత్ప్రవర్తన అందచందాలు కావాలి. వీరికి నేర్పే విషయాలు:- వడ్డన పద్ధతులు. ఏవి ముందు వడ్డించాలి? కూరలు, మద్యం, యితర పానీయాలు ఎలా తయారు చేయాలి? వెండి సామానులు, గ్లాసు సామానులు. పోర్సిలైన్ సెట్లు ఎలా సర్దాలి? ఎలా కడిగి జాగ్రత్త చేయాలి? భోజన సమయములో మర్యాదలు సాంప్రదాయాలు ఇవన్నీ నేర్పుతారు. ఇవికాక టేబిలు మీద వేసే బట్టలు వాటి యిస్త్రీ జాగ్రత్తగా పెట్టెలలో సర్దడం, సత్ప్రవర్తన నేర్పుతారు.

బట్లర్ వృత్తికి కూడా అనేక యిబ్బందు లున్నాయి. అన్నా కిడెల్ వ్రాసిన పుస్తకంలో భోజనము చేస్తున్నవారు గనుక మంచి ఉత్సాహంగావుంటే, బట్లర్లు ఏమీ చూసినట్లు, విన్నట్లు కనపడకూడదని ఆదేశించింది.

... .

శుద్ధ ఆయుర్వేద ఫలితాలు

హైదరాబాద్, జూన్ 11

1964 ఏప్రిల్ లో జరిగిన మొదటి సంవత్సరపు బోర్డుపరీక్షలలో (శుద్ధ ఆయుర్వేద) 8, రిజిస్టరు నెంబర్లుగల అభ్యర్థులు పరీక్ష కంప్లీటుచేసినట్టుగా ప్రకటింపబడిన 2, 4 రిజిస్టరు నెంబర్లుగల అభ్యర్థులు పరీక్షలో ఫెయిలైనారు. హైదరాబాదు ఇండియన్ మెడిసిన్ బోర్డువారు నిర్వహించిన 1964 ఏప్రిల్ నాటి సాంవత్సరిక బోర్డుపరీక్షలలో ప్రొఫెషనల్ జి.సి.ఎ ఎం. 8 వ సంవత్సరము (ఆయుర్వేద విశారద) పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల వరుసలో పొరపాటున ప్రకటింపబడిన రిజిస్టరు నెంబరు 44అభ్యర్థి ఫెయిలైనారు.

నేటి రాత్రి
గురువును మించిన శిష్యుడు
తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజేశ్వరి మొ॥

నూర్‌మహల్ - అంబర్‌పేట

ఆటలు: 3-30, 6-30, 9-30

— పూర్ణా పిక్చర్స్ రిలీజ్

12వ వారం!
మనసు నుర్రూతలూగించు గీతాలు, ఉజ్జ్వలమైన ప్రణయ సన్నివేశాలతో అలరించువర్ణ చిత్రం

శ్రీ ఫిల్మ్స్:

కాశ్మీర్-కి-కలి
(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: శక్తిసామంత్.

సంగీతం: ఓ. పి. నయ్యర్.

తా: మధుమతిపూర్, షర్మిలాటాగోర్, ప్రాణ్, నజీర్ హుసేన్, ధుమల్ అనూప్ కుమార్, మదన్‌పురి.

జమ్‌ఖుద్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

— కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్.

లావోస్‌పై అమెరికా గూఢచారి విమానాలు
తిరుగనీయరాదని సౌవన్న ఫౌమా తాత్కాలిక నిర్ణయం

వియంటైన్, జూన్ 11

లావోస్‌పై అమెరికా గూఢచారి విమానాలను ఎగుర నీయకుండా ఆపివేయాలని తాను తీసుకున్న నిర్ణయము తాత్కాలిక చర్య మాత్రమే నని లావోస్ తటస్థ పక్ష ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించాడు.

ప్రిన్స్ సౌవన్న ఫౌమా లావోస్ రాజ సౌనంగ్ పథానాలో చర్చలకై ఒక్కరినం లువాంగ్‌కై బాంగ్‌కు వెళ్ళి వచ్చాడు.

నిన్న ప్రిన్స్ సౌవన్న ఫౌమా అమెరికా విమానాలు లావోస్‌పై ఎగురడము నిలిపి వేయాలని ప్రకటించాడు. ఈ ప్రకటన అమెరికా అధికారులకు ఆశ్చర్యజనకమైంది.

లావోస్ దక్షిణ పక్ష నాయకుడు జనరల్ ఫౌమి నోసవాన్ ఈ విమానాలను ఆపరాదనీ ప్రభుత్వములోని ఇతరులు ఆ గూఢచారి చర్యలు కొనసాగాలని కోరుతున్నారనీ అన్నాడు.

ఈ అమెరికా విమానాలు లావోసుపై ఎగురుతుండడము మే 21నుండి ప్రారంభింపబడింది. గత ఆదివారము నుండి వాటికి సాయుధ జెట్ విమానాలు కాపలా ఉంటున్నాయి.

టేకుల సోమారంలో హత్య
(మా విలేఖరి)

భువనగిరి, జూన్ 11

భువనగిరిసమీపానగల టేకులసోమారం గ్రామంవద్ద ఒక బావి పరిసరాల్లో ఎవరో గుర్తు తెలియనివ్యక్తి గతరాత్రి హత్య కావింపబడినట్లు తెలుస్తున్నది.

నేటి ఉదయం శవం కనిపించగానే భువనగిరి పోలీసు అధికారులు వెళ్ళి పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం కళేబరాన్ని రామన్నపేట అసుపత్రికి పంపారు.

ఉఛాంటు ఆహ్వానానికి జనరల్ తిమ్మయ్య అంగీకారం

కోయంబత్తూరు, జూన్ 11

భారత మాజీ సర్వసేనాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య సైప్రస్‌లో సమితి రక్షాల కమాండరు పదవిని నిర్వహించడానికి రాజ్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ కోరికమేరకు అంగీకరించారు జనరల్ తిమ్మయ్య ప్రస్తుతము నీలగిరుల్లోని కూనూరులో ఉన్నారు సమితి నుండి నియామకానికి చెందిన మంజూరీ లేఖ రాగానే ఆయన బయలుదేరి వెళ్ళి ఈ నెలాఖరులోగా ఆ పదవిలో చేరతారట.

కొరియాలో తటస్థ రాజ్యాల పరటాయింపు కమీషన్ అధ్యక్షుడుగా కొనాళ్ళు జనరల్ తిమ్మయ్యపనిచేసి ఉన్నారు.

ప్రస్తుతము సైప్రస్ దళాల కమాండరుగా ఉన్న జనరల్ పి. ఎస్. జ్ఞానీ పదవీ వ్యవధి ఈనెలతో ముగుస్తున్నది.

(తొలివార్త రెండో పేజీలో-సం॥)

శ్రీ వి. బి. రాజు
పశ్చిమ జర్మనీ పర్యటన

హైదరాబాద్, జూన్ 11

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు, జైలీన్యూస్ పత్రిక సంపాదకుడునగు శ్రీ వి. బి. రాజు పశ్చిమ జర్మనీ ప్రభుత్వాహ్వానము పై నెలరోజుల పర్యటనకు వెళ్తున్నారు తిరుగు ప్రయాణములో ఆయన ఒక వారము బ్రిటన్‌లోను ఫ్రాన్స్‌లోను స్విట్జర్లాండ్‌లోనుకూడా ఉంటారు ఆయన జూన్ 16న బయలుదేరి వెళ్ళి జులై 15కు తిరిగి వస్తారు.

స్వర్ణకారులకు పునరావాసం: ప్రభుత్వపథకం వివరాలు

హైదరాబాద్, జూన్ 11

భారత ప్రభుత్వం 1963 జనవరిలో జారీచేసిన బంగారు కంట్రోలు ఉత్తర్వు కారణంగా అనేక మంది స్వర్ణకారులు ఉపాధి కోల్పోయారు. 14 కారట్లకు మించిన బంగారం వస్తువుల తయారీ అమ్మకంపై నిషేధం వచ్చింది. ఆతరువాత భారత ప్రభుత్వం 14 కారట్లకు మించిన బంగారు వస్తువుల తయారీలో యీ ఉత్తర్వు నియమాలను కొంత వరకు సవరించింది. తమ పాతవృత్తినే కొనసాగించుకుంటున్న స్వర్ణకారులు 1962 సం॥ పు. భారత ప్రభుత్వపు రక్షణ నిబంధనలలోని 126 హెచ్ హెచ్ నిబంధన ప్రకారం లైసెన్సు పొందవలెనని తెలియజేసింది.

బంగారం కంట్రోలు ఉత్తర్వు కారణంగా బాగాదెబ్బతిన్న స్వర్ణకారులకు ఉపాధి కల్పించే నిమిత్తం భారత ప్రభుత్వం తనకువీలయినంతమట్టుకుఅలాటి స్వర్ణకారులకు ఇతర విధాలుగా వివిధ సౌకర్యాలను వారి పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యములను, కల్పించడము యితర వృత్తుల్లో, వ్యాపారాల్లో స్థిర, పడడానికి ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం మొదలయినవాటిని కల్పిస్తున్నది

గత యేడాది భారత ప్రభుత్వము రూ॥ 80 లక్షలను కేటాయించింది. ఈ ధనాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటా వినియోగించి వున్న ఉపాధి కోల్పోయిన స్వర్ణకారులకు - జిల్లాలలోనివారికి జిల్లాపరిషత్తులద్వారానూ, జంటనగరాలలోని వారికి పరిశ్రమల, వాణిజ్యశాఖ డైరెక్టరు ద్వారానూ పంచడం జరిగింది.

ఈ పనిని నిర్వహించడానికి గాను ప్రభుత్వం జి. దస్తగిరి ఖురేషీని అదనపు డైరెక్టరు, ప్రభుత్వ ఉపకార్యదర్శిగా నియమించింది. స్వర్ణకారులకు పునరావాసం కల్పించే నిమిత్తం వివిధ పథకాలను ప్రారంభించేనిమిత్త తొలి దశగా రూ॥ 80 లక్షలను మంజూరు చేసింది. మిగతా మొత్తము కూడా అతర్వాత మంజూరు చేయబడుతుంది. తగిన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులలో పునరావాసంకల్పించే వివిధ పథకాలను రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

భారతప్రభుత్వం రక్షణ నిబంధనలలోని 126 హెచ్ హెచ్ నిబంధన క్రింద లైసెన్సుపొందిన స్వర్ణకారులు కూడా తమ పాతవృత్తిని విడిచిపెట్టి పునరావాస సౌకర్యాన్ని కల్పించవలసిందిగా దరఖాస్తు చేసుకోవచ్చును. అట్టివారు పునరావాస సౌకర్యము పొందిన మూడు నెలలలోగా తమ లైసెన్సులను తిరిగి సమర్పించవలసి ఉంటుంది. ధృవీకరించబడిన స్వర్ణకారులు పునరావాస సౌకర్యంపొందిన తర్వాతకూడా తమ పాతవృత్తిలోనే స్థిరపడదలచినచో అట్టివారు వారికి పునరావాస సౌకర్యముక్రింద ఇవ్వబడిన ఋణమొత్తాన్ని వెంటనే ప్రభుత్వానికి తిరిగి చెల్లించవలసిఉంటుంది.

20న ఢిల్లీలో ముఖ్యమంత్రిత్రయసమావేశం
కృష్ణా గోదావరీ నదీజలాల సమస్య పరిశీలిస్తారని

శ్రీ దాసప్ప

బెంగుళూరు, జూన్ 11

కృష్ణా గోదావరీ నదీజలాలవంపిణీ విషయంలో వివిధ రాష్ట్రాల క్లెయిముల్ని పరిశీలించి వారితో చర్చించి ఒక సమాధానం కుదిరేదుకు మార్గాలన్వేషిస్తామని కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప ఈ రాత్రి ఇక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

ఆచరణయోగ్యమైన సమరస పరిష్కారం కుదుర్చుకోడానికి రాష్ట్రాల మధ్య తగు విజ్ఞత సహేతుకతకల వన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు. పరిష్కారం సాధ్యమేనని శాసనాశిస్తున్నానన్నారు

జూన్ 20న ఢిల్లీలో కేంద్రం ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్, మైసూరు మహారాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఈ నదీజలాల సమస్యను పరిశీలించగలదని కూడా శ్రీ దాసప్ప తెలిపారు.

ఈ సమస్యను మధ్యవర్తిత్వానికి వదలాలన్న మైసూరుప్రభుత్వ ప్రతిపాదన తనకు వ్యక్తిగతంగా సమ్మతం కాదనీ చర్చలద్వారా విభేదాలు పరిష్కారం కావాలనీ శ్రీ దాసప్ప పేర్కొన్నారు

విదేశాల్లోకూడా నిఘా, దర్యాప్తు

బొంబాయి, జూన్ 11

బొంబాయికి 150 మైళ్ళదూరాన సముద్రతీరానగల మురాద్ అను గ్రామంలో విమానం దిగుదామని బొంబాయి వెళ్తున్నామని చెప్పి మాయమైన ఇద్దరు విదేశీయులకోసం దేశవ్యాప్తంగా సాగుతున్న గాలింపు నేడు అనేక దేశాలకు కూడా విస్తరించబడింది. భారత ప్రభుత్వసి-ఐ-డి-అధికారులు అనేక దేశాలకు వెళ్ళి కూడా దర్యాప్తులు ప్రారంభించారు.

మాయమైన దేశీయులు తమ పేర్లు - ఎం. సి- అవిసేటరు -పైలట్- పీటరు జాన్ -మెకానిక్- అని చెప్పారు. వీరిరువురూ బిటిష్ వయానుమతి పత్రాలున్నాయి.

వీరు ప్రయాణంచేసిన విమానము లండన్ ఏరోగ్రాఫిక్ సర్వేవారిదని కరాచీలో వీరు చెప్పారట. కాని నిజానికి ఆ విమానం లండన్‌లోని కిగన్ ఏర్పేస్ వారిది. వీరుటోకుచెందిన వుల్కాట్ అనువ్యక్తి ఆ విమానాన్ని తన ప్రయాణంకోసం ఏర్పాటు చేయించుకున్నాడట.

కాకినాడ వద్ద అగ్నిప్రమాదం
మూలపల్లి గ్రామంలో 126 గుడిసెలు దగ్ధం

కాకినాడ, జూన్ 11

గోకవరం తాలూకాకు చెందిన మూలపల్లి గ్రామంలో మంగళవారమువాడు సంభవించిన అగ్నిప్రమాదమందు 126 పూరి గుడిసెలు పరశురామపురి అయ్యాయి.

సెంట్రల్ రైల్వే నోటీసు

భారత రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ల ప్రకారం భారతాధ్యక్షుని తరపున - సికింద్రాబాద్ పార్సెల్ ఆఫీసులో పడిఉన్న క్లెయిము చేయబడని ఎవరికీ చెందని వస్తువులు- ఆ ఆఫీసు నోటీసు బోర్డుపై తెలుపబడిన జాబితామేరకు-1964 జూన్ 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంద్వారా అమ్మబడుతాయి. ఆయా వస్తువుల సరైన వర్ణన, నాణ్యత, సంఖ్య విషయంలో రైల్వే పరిపాలనా విభాగానికెట్టి బాధ్యతగానిలేదు ఏ వస్తువునైనా వేలం వేయకుండా నిలిపివేయవచ్చు. అమ్ముకాకపోగల వస్తువుల్ని 1964 జూన్ 27వ తేదీ శనివారం ఉదయం 11 నుండి 1 గంట వరకూ తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 వరకు తనఖీ చేసుకోవచ్చు.

సెంట్రల్ రైల్వే నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనికిగాను టెండర్లు స్వీకరించడానికి నిర్ణయింపబడిన్న తేదీ 10-6-64 నుండిఇప్పుడు 28-6-64కు పొడిగించబడింది. 28-6-64 నాటి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ టెండర్లు స్వీకరించబడి అదేరోజు 3 గంటలకు విప్పుతారు.

I ఎం/ఎస్ తరహా క్వార్టర్లు (32+24) 56 యూనిట్ల నిర్మాణ ప్రతిపాదన. 3వ తరహా రెండు యూనిట్లు, యాష్‌పిట్లు, వాటర్ కాలంలు, గుడ్స్ షెడ్ విస్తరణ వగైరా.

ప్రకటన

బోరెడ్డి యాదగిరి మరియు మల్లయ్యగార్లు తమ రెండు అంతస్తుల మడిగె నెం. 15-5-347 అఫ్ జల్ గంజ్ బస్సుస్టాండు హైదరాబాద్‌లో గల దానిని మహేశ్వరం గ్రామనివాసి శ్రీ పొద్దుటూరి అంజయ్యగారికి విక్రయించుచున్నారు. గాన ఎవరికైన, ఏ పుఱవున్న యీ క్రింది అడ్డుపైన వారం రోజులలో తెలువవలయును.

ఇట్లు
యస్. సీతారామరావు
బి. ఏ. యల్ యల్. బి. అడ్వొకేటి
జాంబాగ్, 5-1-444,
హైద్రాబాద్ 12)-అం॥ప

నేడు మ॥ 12-00 గం. గొప్ప విడుదల
ఒక మహోజ్జ్వల నవల చిరస్మరణీయమైన చలన చిత్రంగా రూపొందింది! విచక్షణచూపని ప్రేమోదేకంవల్ల వారి తొలి రాత్రిని గులాబులు గుబాళించలేదు....ముళ్ళపాన్పు తయారైంది.

అంజలీ పిక్చర్స్ (మద్రాస్) సమర్పించు:

* ఫూలోంకి సేజ్ *

స్క్రీన్ ప్లే, సంభాషణలు, దర్శకత్వం: ఇందర్‌రాజ్ ఆనంద్.

నిర్మాణం, సంగీతం: అదినారాయణరావు.

కథ: గుల్షన్ నందా.

పాటలు: హసరత్ జైపురి.

తా: అశోక్‌కుమార్, వైజయంతిమాల, మనోజ్‌కుమార్, నిరూపరాయ్, సుభాషిణి, లలితాపవార్, కన్హయ్యలాల్, రాజు, మెహమూద్.

నౌరంగ్ (పర్‌కండిపన్డు), హైదరాబాద్ | * | నటరాజ్ సికింద్రాబాద్

ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయంలలో అడ్వాన్సు బుకింగ్ | ఆటల సమయంలలో అడ్వాన్సు బుకింగ్.

నేటి నుండి ఆదివారము వరకు 4 ఆటలు: 12-00, 3-15, 6-30, 9-30

మరియు సాదియా బారంగాబాద్ | శారద నాందేడ్ | రాజ్‌మహల్ జాల్నా | విజయ లాతూర్

19-6-64 శుక్రవారం 12-30 కు గొప్ప విడుదల

ఆమె మధురాను భూతులను, త్యాగాలను గుర్తించలేని ఆ సంగీతకారుని గ్రుడ్డి హృదయంవల్ల ఆశలన్నీ వమ్మయి నిలిచిన యువతి అనుపమాన ప్రణయగాథ

బృందావన్ పిక్చర్స్:

* పైసేకహాం *

దర్శకత్వం: ఆత్మారాం | సంగీతం: ఎస్. డి. బర్మన్ | పాటలు: షకీల్

తా: నందా, విశ్వజిత్, నాజ్, రెహమాన్, మన్‌మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, అనిత్‌సేన్, ఓంప్రకాష్.

ప్యాలెస్- హైదరాబాద్ | మినర్వా- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

— కపూర్‌చంద్ బ్రదర్స్ రిలీజ్.

ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, జడ్‌చర్ల
(మహబూబ్‌నగర్ జిల్లా)

(ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధించబడినది)

కాలేజి జూన్ 12న తెరువబడుచున్నది. దిగువ కోర్సులు గలవు.

ప్రీ-యూనివర్సిటీ (హ్యూమనిటీస్)
లెక్కలు మరియు కామర్స్
లెక్కలు మరియు ఎకనమిక్స్
కామర్స్ మరియు ఎకనమిక్స్

ప్రీ-యూనివర్సిటీ సైన్సులు మరియు బి. కాం. డిగ్రీకోర్సులకు యూనివర్సిటీనుండి అఫిలియేషన్ మంజూరికై వేచియున్నది.

ఈ కోర్సులకు ముందుగా దరఖాస్తులు కూడా తీసుకోబడుచున్నవి.

దరఖాస్తు ఫారములు కాలేజీ కార్యాలయంనుండి 8 అణాలు చెల్లించి పొందవచ్చును. పోస్టల్ సౌకర్యములు గలవు.

డాక్టర్ బి. రామకృష్ణారావు, M. P.
ప్రెసిడెంట్
విద్యాసమితి, జడ్‌చర్ల

(AA)